నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 24, నవంబర్ 2023 | 16 పేజీలు








## ధర్మయుద్ధానికై ఎన్నికల బరిలో నిలిచాం

- బిజెపికి పూర్తి మద్దతు
- బిసిలకు సముచిత ప్రాధాన్యత
- రాజ్యాధికార సాధనే లక్ష్యం
- సూర్యాపేట రోడ్‌షోలో పవన్ కళ్యాణ్



16లో...


# సమయం లేదు మిత్రమా

- ప్రచారానికి ఇక నాలుగు రోజులే
- ఇక ప్రచారానికి అగ్రనేతలు
- వ్యూహాత్మకంగా అభ్యర్థుల అడుగులు..
- గంప గుత్త ఓట్ల కోసం హామీలు

బీబీనగర్, నవంబర్ 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్నికలకు ఇంకా ఏడు రోజులే గడువు ఉంది. అయితే 48 గంటల ముందే ప్రచారాన్ని నిలిపివేయాలి. దీంతో ఇంకా మిగిలింది నాలుగు రోజులు మాత్రమే. అంటే బరిలో ఉన్న అభ్యర్థుల ప్రచారానికి కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఇప్పటి వరకు ఒక ఎత్తు కాగా ఈ నాలుగు రోజులు మరో ఎత్తుగా అభ్యర్థులు భావిస్తున్నారు. అందులో భాగంగా వారు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ప్రతి రోజూ ప్రణాళికాబద్ధంగా విజయం కోసం ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తూన్నారు. ఎక్కడెక్కడ బలహీనత ఉంది.. దానిని ఎలా పరిష్కరించుకోవాలి, ఎక్కడ ఎవ్వరిని తమ పార్టీలో చేర్చుకోవాలి అనే పథకాలు రచించి అమలు చేస్తూన్నారు. ప్రత్యర్థుల వ్యూహాలను దెబ్బ తీస్తూ విజయాన్ని సాధించేలా ప్రతి వ్యూహాలు కూడా రూపొందిస్తున్నారు. ప్రచారంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలు పోటా పోటీగా దూసుకెళ్తున్నాయి.

వివరాలు 2లో..





## హుజుర్‌నగర్ గడ్డపై గులాబి జెండా ఎగరాలి : కెటిఆర్

- ఆడ కెసిఆర్. ఈడ ఎస్ఎస్ఆర్
- గడ్డం పెంచితే గబ్బర్‌సింగ్ అవుతారా....?
- ఉత్తమ్ గతం సైదిరెడ్డి భవిష్యత్తు
- ఆలోచించి ఓటెయ్యండి.. బిఆర్ఎస్‌ను గెలిపించండి

హుజుర్‌నగర్(గరిడేపల్లి) నవంబర్ 23 ప్రభాతవార్త : హుజుర్‌నగర్ గడ్డపై గులాబి జెండాను ఎగురవేయాలని శానంపూడి సైదిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి శాఖా మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. హుజుర్‌నగర్ లో గురువారం నిర్వహించిన రోడ్‌షోలు ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆడ కెసిఆర్ ముఖ్యమంత్రి కావటం తథ్యం ఈడ ఎస్ఎస్ఆర్(శానంపూడిసైదిరెడ్డి) ఎమ్మెల్యే కావటం తథ్యం అని ఆయన పేర్కొన్నారు.

2లో...

## ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియ ప్రారంభం

- వృద్దులు, వికలాంగులకు పోస్టల్ బ్యాలెట్
- జిల్లాలో 1008 మంది ధరఖాస్తులు
- పిఓ, ఏపిఓలకు,ఓపిఓ 26తో తుదిగడువు

ప్రభాతవార్త, సూర్యాపేట : ఈ నెల 30న రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ సారి ఎన్నికల కమీషన్ వృద్దులు, వికలాంగులకు ఇంటి నుండే ఓటు వేసే అవకాశాన్ని కల్పించింది. ముఖ్యంగా 80 సంవత్సరాలు పైబడిన వృద్దులతో పాటు వికలాంగులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఇవ్వడంతో గురువారం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఇంటి నుండే ఓటు వేసే ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. ఎవరైతే ధరఖాస్తులు చేసుకున్నారో అధికారులు వారి ఇళ్లకు వచ్చి ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 31,454 మంది పోస్టల్ బ్యాలెట్‌కు అర్హులు కాగా 1008 మంది ధరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

2లో...



## బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్ నియమాల్లో గందరగోళం



- ఐఎన్‌సీ సూచనలకు విరుద్ధంగా కేఎన్‌ఆర్ నిబంధనలు ఉన్నాయని ఆవేదన
- కేఎన్‌ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ అధికారులకు విద్యార్థులు పలు అభ్యర్థనలు
- మేనేజన్‌మెంట్, కన్వీనర్ కోటాలకు ఒకే రకమైన నిబంధనలు ఇవ్వాలని వినతి
- మేనేజ్‌మెంట్ విభాగంలో 2వేల బీఎస్సీ (ఎన్) సీట్లు ఖాళీ

2లో...

# సమయం లేదు మిత్రమా

మొదటి పేజీ తరువాయి

ఈ చివరి వారంలో భారీ సభల నిర్వాహణకు కూడా ప్లాన్ చేసుకుంటున్నాయి. ఈ నాలుగు రోజులు చాలా కీలకం. ఎన్నికల పర్వంలో కీలకమైన ప్రచార ఘట్టానికి కేవలం నాలుగు రోజులు మాత్రమే మిగిలింది. ప్రచారానికి ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు గడువు పూర్తి అవుతుంది. ఈ క్రమంలో నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీలు తమ జోరును పెంచాయి. కొంత మంది అభ్యర్థులు ఈ నాలుగు రోజులు చాలా కీలకంగా వ్యవహరించాలని పథకం రచించారు. ఏ రోజు ఎం చేయాలి. ఎవ్వరు ఏ బాధ్యత చేపట్టాలనే కార్యక్రమాల గురించి పక్కాగా నిర్ణయించుకున్నారు. ఆయా రోజుల్లో చేయాల్సిన పనులను వాట్సాప్ ద్వారా తమ అనుచరులకు పంపిస్తున్నారు. ప్రధానంగా బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో ప్రచారాన్ని పదునెక్కించే దిశగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ తాము బలహీనంగా ఉన్నామనే సమాచారాన్ని ఇప్పటికే ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న బృందాల ద్వారా తెలుసుకున్న అభ్యర్థులు వాటిపై దృష్టి పెట్టారు. ఈ నాలుగు రోజుల్లో ఎంతగా ప్రజల్లోకి వెళ్తే ఏ మేరకు ఓటర్లను ఆకట్టుకోగలిగితే అంతగా విజయావకాశాలు పెరుగుతాయని అభ్యర్థులు భావిస్తున్నారు. ప్రతిపక్షం జనంతోనే ఉంటున్నాయి. గంపగుత్త ఓట్ల కోసం నియోజవకర్గాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలకు చెందిన అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు వివిధ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రచారానికి నాలుగు రోజులు మిగలడంతో ఒకే సారి గంపగుత్తుగా వందల మంది ఓటర్లను తమవైపు ఎలా తిప్పుకోవాలనే వ్యూహాలను రచిస్తున్నారు. అందులో భాగంగా ఉపాధ్యాయ, ఉద్యోగ, వైద్యులు, యువజన సంఘాలు, కుల సంఘాలు వివిధ కమిటీలతో చర్చలు నిర్వహిస్తున్నారు. గ్రామాలు, వార్డుల వారీగా కుల సంఘాలకు ఆలయాలు, కమ్యూనిటీ భవనాలకు నిధులు సమకూరుస్తామనే హామీలు గుప్పిస్తున్నట్లు సమాచారం. అభ్యర్థులు ప్రచారంలో పాల్గొంటుండగా, వారి అనుచరులు, నాయకులు గంపగుత్త ఓటర్ల కోసం జోరుగా చర్చలు సాగిస్తున్నారని, వారికి కావాల్సినవి సమకూర్చుతూ తమవైపు తిప్పుకునేందుకు శ్రమిస్తున్నట్లు పలువురు చెప్పుకుంటున్నారు.

### పోటా పోటీగా మీటింగ్‌లు..

నియోజవకర్గాల్లో ప్రధాన పార్టీలు గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నాయి. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఇప్పటికే భువనగిరిలో ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న విషయం తెలిసిందే. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఫైళ్ల శేఖర్‌రెడ్డి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఫైళ్ల శేఖర్‌రెడ్డి కోసం వలిగొండలో కేటిఆర్ రోడ్‌షో నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డి, చింతల వెంకటేశ్వర్‌రెడ్డిలు ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 26న భువనగిరిలో హరీష్‌రావు రోడ్‌షో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నిర్వహించిన ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హన్మంతారావుతో ఆపటు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డిలు ప్రచారంలో పాల్గొంటున్నారు. బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి తరపున కేంద్ర క్రీడా శాఖా మంత్రి అనురాగ్ ఠాగూర్ భువనగిరి పట్టణంలో ప్రచారంలో పాల్గొన్నారు. జాతీయ కార్యవర్గ సభ్యులు సోం వీర్రాజు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ నెల 26న జరిగే బహిరంగ సభలో భువనగిరిలో కేంద్ర హోం శాఖా మంత్రి అమీత్‌షా పాల్గొననున్నారు.

# ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

తుంగతుర్తి నియోజకవర్గంలో 8057 మందికి గాను 336 మంది ధరఖాస్తు చేసుకోగా సూర్యాపేట నియోజకవర్గంలో 6728 మందికి 229 మంది ధరఖాస్తు చేసుకున్నారు. కోదాడ నియోజకవర్గంలో 8422 మందికి 176 మంది, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 8247 మందికి 267 మంది ధరఖాస్తులు చేసుకున్నారు. 40 శాతం పైన వికలాంగత్వం ఉన్న దివ్యాంగులు కూడా ఇంటి నుండి ఓటు వేసే అవకాశం కల్పించారు. 12డి ఫారం ద్వారా 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు, 40 శాతం వికలాంగత్వం గల దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లాలో ఇందుకు గాను 35 బృందాలను ఏర్పాటు చేశారు. ఓటర్ల సంఖ్యను బట్టి సూర్యాపేట నియోజకవర్గానికి ఐదు బృందాలు, కోదాడ 10, తుంగతుర్తి 7, హుజూర్‌నగర్ 11 బృందాలను కేటాయించారు. ఒక్కొక్క బృందంలో ముగ్గురు అధికారులు, ఒక వీడియోగ్రాఫర్, మైక్రో అబ్జర్వర్, పోలీస్ ఒకరు ఉంటారు. వీరందరూ వారికి కేటాయించిన రూట్లలోనే పోస్టల్ బ్యాలెట్‌కు ధరఖాస్తు చేసుకున్న ఓటర్ల ఇంటికి వెళ్లి ఓటు వేయించనున్నారు. ఈ నెల 23న ఇంటి నుండి ఓటు వేసే ప్రక్రియను ప్రారంభించి ఈ నెల 25 తుది గడువుగా అధికారులు నిర్ణయించారు. పి.ఓ.ఏపిఓ.ఓపిఓలకు మాత్రం పోస్టల్ బ్యాలట్ ఉపయోగించుకొనేందుకు ఈ నెల 26వరకు తుది గడువుగా నిర్ణయించినట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. ముందుగా ఓటర్‌కు స్థానిక బిఎల్‌వో ద్వారా సమాచారాన్ని అందజేయాల్సి ఉంటుంది. ఎన్నికల సిబ్బంది ఓటర్ ఇంటికి వెళ్లిన సమయంలో అందుబాటులో లేకుంటే తిరిగి రెండవసారి వెళ్లాలని అధికారులు ఆదేశించారు. ఓటర్ ఓటు హక్కు వినియోగించుకోకపోతే ఆర్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. పోలింగ్ కేంద్రాల్లో మాత్రం ఓటు వేసే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో అధికారులు ధరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయిస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లా కేంద్రానికి పోస్టల్ బ్యాలెట్ పేపర్లు చేరడంతో ప్రక్రియను వేగవంతం చేశారు. ఆయా నియోజకవర్గాల ఓటర్లకు అనుగుణంగా బ్యాలెట్ పేపర్లను అందుబాటులో ఉంచడంతో కార్యక్రమం వేగవంతం అయింది. ఇదిలా ఉండగా జిల్లాలో ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటర్లకు గుర్తింపు కార్డులతో పాటు ఓటర్ స్లిప్‌లను కూడా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది. అత్యవసర సేవల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా వివరాలను ఎప్పటికప్పుడు అధికారులకు అందజేస్తున్నారు. నియోజకవర్గాల్లో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. సీ విజిల్ యాప్ వినియోగంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేసే చర్యలు చేపట్టారు. కొన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు వచ్చే ఫిర్యాధులపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. నిఘా పెట్టి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా, అంతర్ జిల్లా సరిహద్దుల్లో ముమ్మరంగా తనిఖీలు చేస్తూ ఎలాంటి ఆధారాలు చూపని నగదు, బంగారం తదితర వస్తువులను సీజ్ చేస్తూ కేసులు నమోదు చేస్తున్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. పోలింగ్ రోజున తీసుకోవాల్సిన, పాటించాల్సిన నియమ నిబంధనలను వివరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్ నియమాల్లో గందరగోళం

**భద్రాచలం, ప్రభాతవార్త :** బీఎస్సీ (నర్సింగ్) యొక్క అడ్మిషన్ నియమాలలో తీవ్ర గందరగోళం నెలకొంది. మేనేజ్‌మెంట్ కేటగిరి, కన్వీనర్ కేటగిరిల రెండింటికి ఒకే విధమైన ప్రవేశ నిబంధనలను వర్తింపజేయాలని కేఎన్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ అధికారులకు బీఎస్సీ విద్యార్థులు అభ్యర్థిస్తున్నారు. కేఎన్ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ ఈ నెల 22వ తేదీన టీఎస్ -ఎంసెట్ క్వాలిఫైడ్ విద్యార్థులు 0 శాతం పర్సంటైల్ సడలింపుతో కన్వీనర్ కేటగిరికి అర్హత కలిస్తూ, మేనేజ్‌మెంట్ కేటగిరి సీట్లకు అర్హత లేదని సర్క్యూలర్ జారీ చేసింది. మేనేజ్‌మెంట్ కేటగిరి విద్యార్థులు నీట్ పరీక్షలలో 0 శాతం పర్సంటైల్ కలిగిన వారు మాత్రమే అర్హులని, అడ్మిషన్‌లు మొత్తం ప్రక్రియ తప్పనిసరిగా ఈ నెల 30 లోపు పూర్తి కావాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ గతంలో ఈ నెల 20వ తేదీన ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ న్యూఢిల్లీ యొక్క నియమాలు, నిబంధనలతో బీఎస్సీ (ఎన్) కోసం విద్యార్థులను చేర్చుకోవడానికి అర్హత కలిపిస్తూ ఒక సర్క్యూలర్‌ను జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు నూతనంగా ఈ నెల 22 నాడు ప్రవేశ పెట్టిన విధానం వలన 2వేల మంది మేనేజ్‌మెంట్ కేటగిరి విద్యార్థులకు నష్టం కలిగిస్తుందని, ఈ విధానం ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ సూచనలకు విరుద్ధంగా కేఎన్ఆర్ యూనివర్సిటీ ప్రవేశపెట్టిందని ఆవేదన చెందుతున్నారు. వారు బీఎస్సీ నర్సింగ్ విధానాను సవరించి ఒకే రకమైన నిబంధనలను మేనేజ్‌మెంట్ కేటగిరి, కన్వీనర్ కేటగిరికి వర్తింపజేసి న్యాయం చేయాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 112 నర్సింగ్ కళాశాలల్లో 6500 మంది విద్యార్థులతో బీఎస్సీ నర్సింగ్ విద్యను అందిస్తున్నాయి. అందులో 4500 సీట్లు కన్వీనర్ కోటా కింద, రూ.2వేల సీట్లు మేనేజర్‌మెంట్ కేటగిరి కింద ఉన్నాయి. యూనివర్సిటీ కన్వీనర్ కేటగిరికి 63వేల ర్యాంకుతో ఎంసెట్ పరీక్షను మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్‌ని ఈ సంవత్సరం ప్రవేశపెట్టింది. క్వాలిఫైడ్ విద్యార్థులు అందుబాటులో లేకపోవడంతో 3500 సీట్లు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థులు, మేనేజ్‌మెంట్ సంఘం అభ్యర్థుల మేరకు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఈ నెల 6వ తేదీన ప్రవేశ పరీక్ష టీఎస్ -ఎంసెట్/ నీట్ 2023కు హాజరైన 0 పర్సంటైల్ విద్యార్థులకు బీఎస్సీ (ఎన్) కోర్సులో అర్హతను సడలించారు. ఈ అర్హతను ఒకే రకంగా కన్వీనర్ కేటగిరి, మేనేజ్‌మెంట్ కేటగిరి వాళ్ళకు సమానంగా వర్తింప చేసి ఆదేశాలు జారీ చేసింది ఐఎన్‌సీ సూచనల ప్రకారం కేఎన్ఆర్ విశ్వవిద్యాలయం పూర్వపు నిబంధనలను సడలిస్తూ ఈ నెల 7వ తేదీన టీఎస్ - ఎంసెట్ 2023తో 0 శాతం పర్సంటైల్‌తో విద్యార్థులను బీఎస్సీ (ఎన్) కన్వీనర్ కేటగిరికి మాత్రమే ప్రవేశాన్ని అనుమతించారు. ఇప్పటి వరకు 3500ల మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాలేదని, ఈ నెల 30న అడ్మిషన్ పూర్తి చేయాల్సి ఉండగా గత 4 నెలల నుండి బీఎస్సీ (ఎన్) అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతున్నదని, కష్టాలను ఎదుర్కొంటున్నామని తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఐఎన్‌సీ నిబంధనల ప్రకారం కన్వీనర్, మేనేజ్‌మెంట్ కేటగిరి రెండింటికి ఒకే విధమైన ప్రవేశ నిబంధనలను ప్రవేశపెట్టి న్యాయం చేయాలని ఈ విద్యా సంవత్సరాన్ని కాపాడాలని విద్యార్థులు కోరుతున్నారు.

# ఈవియం,వీవీప్యాట్‌ల కమీషనింగ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

నవంబర్ 30న శాసనసభ సాధారణ ఎన్నికలకు పోలింగ్ జరగనున్న సందర్భంగా ఈవియం. మరియు వీవీప్యాట్‌లను కమీషనింగ్ చేసి ఈవీఎంలను పోలింగ్ కు సిద్ధం చేసే ప్రక్రియ ఆరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు గురువారం ప్రారంభించారు. నల్గొండ, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రాలలో నల్గొండ, నకిరేకల్ కు సంబంధించి ఈ.వి.యం. కమీషనింగ్, బ్యాలెట్ యూనిట్‌లో బ్యాలెట్ పేపర్ లోడింగ్, సి.యు.లో అభ్యర్థుల సెట్టింగ్, వి.వి.ప్యాట్ లలో సింబల్ లోడింగ్ సంబంధిత రిటర్నింగ్ అధికారులు నిర్వహిస్తున్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్‌లు, ఈ.సి.ఐ.ఎల్ ఇంజనీర్‌ల సమక్షంలో ఈ ప్రక్రియ నిర్వహించి పోలింగ్ కు ఈవియం. యంత్రాలు సన్నద్ధం చేయనున్నారు .గురువారం నల్గొండ ఎన్.జి కళాశాలలో నిర్వహిస్తున్న నల్గొండ నియోజవర్గం ఈ.వి.యం కమీషనింగ్ ప్రక్రియను, నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నకిరేకల్ నియోజకవర్గానికి సంబంధించిన ఈ.వి.యం., కమిషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల ఏజెంట్లు సమక్షంలో నల్గొండ రిటర్నింగ్ అధికారి రవి, నకిరేకల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత కేశవ్ ల ఆధ్వర్యంలో ఈ.సి.ఐ ఎల్.ఇంజనీర్లు సహాయంతో ఈ.వి.యం.ల (రిజర్వ్) తో సన్నద్ధం( కమిషనింగ్), బ్యాలెట్ పేపర్ లోడింగ్, అభ్యర్థుల సెట్టింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా రాజకీయ



పార్టీల, అభ్యర్థుల సమక్షంలో పనితీరు పరిశీలనకు ర్యాండంగా కొన్ని ఈ.వి.యం.లు, వివి ప్యాట్ మాక్ పోల్ నిర్వహించి, ఓట్లు క్లియర్ చేసి సీల్ చేయనున్నారు. నల్గొండ నియోజకవర్గానికి చెందిన 284 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (రిజర్వుతో కలుపుకొని) 710 బ్యాలెట్ యూనిట్‌లు, 355 కంట్రోల్ యూనిట్ లు, 397 వివిపాట్‌లను, నకిరేకల్ నియోజకవర్గంకు సంబంధించి 305 పోలింగ్‌స్టేషన్‌లకు సంబంధించి 763 బ్యాలెట్ యూనిట్‌లు, 381 కంట్రోల్ యూనిట్‌లు, 427 వి.వి.ప్యాట్‌లను 13 టెబుల్స్ ద్వారా, కమీషనింగ్ నిర్వహిస్తున్నారు. 23, 24 తేదీల్లో కమీషనింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, నల్గొండ రిటర్నింగ్ అధికారి రవి పాల్గొన్నారు.

# గ్రామాల్లో అవగాహన పెంచాలి : ఎస్పీ రాహుల్‌హెగ్డే




**అనంతగిరి, ప్రభాతవార్త :** ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం అనంతగిరి పోలీసు స్టేషన్‌ను ఎస్పీ రాహుల్‌హెగ్డే సందర్శించి ఎన్నికల్లో పోలీసు బందోబస్తు గురించి సిబ్బందికి సూచనలు అందించారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పనిచేయాలని, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం కోదాడ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 65పై రామాపురం క్రాస్ రోడ్డు వద్ద అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును సందర్శించి వాహనాల తనిఖీలు పరిశీలించారు. అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎవ్వరికి ఇబ్బంది కలుగకుండా తనిఖీ చేయాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ ప్రకాష్, సీఐలు, ఉన్నారు.

## జైవీర్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన తల్లి, భార్య

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 23:



నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిని గెలిపించాలని కుందూరు జైవీర్‌రెడ్డి తల్లి కుందూరి సుమతి, భార్య అనుశ్రీలు గురువారం హాలియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, చింతల చంద్రారెడ్డి, చింతల దీప్తి, గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, అన్నెపాక శ్రీను, వెంపటి శ్రీనివాస్, పొదిల కృష్ణ, జూపల్లి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, చల్లా మట్టారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, మురళి, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, పాంపాటి శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన హాలియా మున్సిపాలిటీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 23:



హాలియా మున్సిపాలిటీ పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ షకీల్‌బాబా గురువారం బీఅర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ సీఎల్‌పీ నేతకుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా జానారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నియోజకవర్గ మైనార్టీ సెల్ అద్యాక్షులు మజహార్ మొయినుద్దీన్, చెరుపల్లి ముత్యాలు, చల్లా మట్టారెడ్డి, గోపిశెట్టి సైదులు, షేక్ అన్వరుద్దీన్, దుబ్బా అనిల్, ఎడ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలక్కపై దాడి హేయమైన చర్య : కెవీపీఎస్

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 23:



కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న దళిత నిర్యోగ యువతీ శిరీష(బర్రెలక్క)పై జరిగిన దాడి హేయమైన చర్య అని కెవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా స్వామ్య దేశంలో వయోజనురాలైన నిరు ద్యోగ దళిత యువతీ స్వేచ్చగా ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని, అభ్యర్థి కుటుంబ సభ్యులపై బౌతిక దాడుల ద్వా రా భయభ్రాంతులకు గురి చేసి దళిత యువతిని పోటీలో లేకుండా చేయాలని ప్రయ్నించడం శోచనీయ మన్నారు. నిరు ద్యోగ యువతీకి ప్రజల్లో వస్తున్న అదరణను చూసి బౌతిక దాడులు చేస్తున్నారని విమర్శించారు. దాడులకు పాల్పడిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## అనాధలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం

చౌటుప్పల్, నవంబర్ 23 ప్రభాతవార్త



అనాధలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని సామాజిక వేత్త సుదీర్ బిక్కుమల్ల, అత్తిలి వినయ్‌కుమార్, నవీన్, వినోద్‌లు అన్నారు. సివియర్ డిజబులిటి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కత్తుల బాలక్రిష్ణ అధ్యక్షతన 25 మంది వికలాంగులకు రూ.2 వేల విలువచేసే నిత్యావసర సరుకులను కండరాల క్షిణత, వెన్నుముఖ బాదితులు, తీవ్రమైన వైకల్యం కలిగిన వికలాంగులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. చిన్నకొండూరుకు చెందిన నెల్ల పారిజాత ఉపాది కోసం రూ.7 వేల విలువచేసే కుట్టు మిషన్ అందించారు. ఈ కార ్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రణయ్, వినోద్, దీపు తదితరులున్నారు.

## దళిత బహుజనుల అభ్యున్నతి కెసిఆర్‌తోనే సాధ్యం..

– పెండెం ధనుంజయ్ నేత

మునుగోడు నవంబర్ 23 ప్రభాతవార్త

దళిత బహుజనుల అభు ్యన్నతి కేవలం కెసిఆర్‌తోనే సాధ్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భీమగాని మహేష్‌గౌడ్,పెండెం ధనుంజయ్‌నేత అన్నారు. గురువారం వారు మండలంలోని అనేక గ్రామాల్లో దళిత బహుజనుల కుటుంబాలను కలిసి మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్ ్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దళితబంధు, బిసిబంధు, కళ్యాణలక్ష్మి, చేనేతబంధు, చేనేత మిత్రతోపాటు పారిశ్రామిక రంగంలో రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి రాష్ట్రంలో దళిత బహుజననాయకులను రాజకీయంగా, ఆర్థికంగా ఎదగనీయకుండా అనేక అడ్డ ంకులను సృష్టించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దళిత బహుజనులకు సామాజికన్యాయం జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో బిఎస్పీ పార్టీనుంచి బిఆర్ఎస్‌లో చేరిన పి.హరీష్,పి.సురేష్,ఈరవూరి జనార్ధన్,తీగల రమేష్,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డి విజయమే లక్ష్యంగా పని చేయాలి

చండూరు,23నవంబర్,ప్రభాతవార్త:



రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్లు ప్రభాకర్‌రెడ్డి విజయమే లక్ష్యంగా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. గురువారం చండూరులో జరిగిన బూత్ ఇన్చార్జులు , గ్రామశాఖ అధ్యక్షులు , ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని, అందుకోసం కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ టియు జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడినడ, ఎత్తపు మధుసూదర్‌రావు, బిఎస్ రెడ్డి, పెండ్యాల గీత, నల్ల లింగయ్య, నందికొండ నర్సిరెడ్డి, చొప్పరి వెంకన్న, మాధగోని వెంకటేశం, జక్కల రవీందర్, బొమ్మరబోయిన వెంకటేశం, ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు,పాండు ,దాసరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్

మర్రిగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఎని ్నకల్లో భాగంగా మర్రిగూడ మండలంలోని సరంపేట, లెంకలపల్లి ఎన్నికల ఇంచార్జి, మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరాజుగౌడ్, జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు వరకాల వెంకటేష్, సంగెపు గిరి నేత, నర్సి యాదవ్, నక్క రవి, సీనియర్ నాయకులతో కలిసి గురువార ం సరంపేటలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా రాజుగౌడ్ ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ రాష్ట్ర సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పేదల సంక్షేమ పథకాలలో భాగంగా ప్రతి ఒక్కరు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన వేడుకున్నారు.



## వట్టిపల్లిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మర్రిగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త



మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామం నుండి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ జిల్లా మహిళా నాయకురాలు మెండు దీపికారెడ్డి ఆధ్వర్యంలో నాంపల్లి మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో సుమారు 50 మందికి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు ఆమె తెలిపారు. ఈ నెల 22న క్యాంపు కార్యాలయంలో మరో 60 మందికి పైగా పార్టీలో చేర్పించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జడ్పీటీసీ ఏవిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పానగంటి వెంకన్నగౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిక

– సిపిఐ పార్టీకి రాజీనామా

– గులాబి కండువా కప్పి ఆహ్వానించిన కూసుకుంట్ల

మునుగోడు నవంబర్ 23 ప్రభాతవార్త

మండలపరిధిలోని దుబ్బకాల్వ గ్రామ ఉపసర్పంచ్ కొండ వెంకన్న,వార్డు సభ్యులు జహీరా,ఫాతిమా,లతీఫ్,కోఆప్షన్ సభ్యులు దోటి రాధిక రవి,కొండ నరేష్ సిపిఐ పార్టీకి రాజీనామా చేశారు.గురువారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వీరికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగాఉపసర ్పంచ్ కొండ వెంకన్న మాట్లాడుతూ అభివృద్ధికి ఆకరి ్షతులై బిఆర్ఎస్ పార్టీలోకి వచా ్చమన్నారు.మునుగోడు మరింత అభివృద్ధిపథంలో ముందుకు సాగాలంటే కారు గుర్తుపై ఓటువేసి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార ్య క్రమంలో మునుగోడు ఎంపిపి కర్నాటి స్వామియాదవ్,దుబ్బాక సర ్పంచ్ సాదు భిక్షం,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుంది

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**

నిరుపేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నిమ్మ మోస పొవద్దని, కోదాడ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ కోరారు. గురువారం పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డులో బీఆర్ఎస్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. గత ఐదు ఏండ్లుగా తాను చేసిన అభివృద్ధి కండ్ల ముందు ఉంది, నేడు తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వం, కోతల్లేని కరెంటు ఇస్తున్న ఇకేక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం, కళ్యాణలోక్మ కింద రూ.లక్ష పదహారు వేలు, మిషన్ భగీరథ ద్వారా నల్లా నీళ్లు, రైతు బీమ కింద రైతన్న చనిపోతే ఐదు లక్షలు ఇస్తున్న ఎకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ అమలుకానీ హామీలు ఇస్తుంది, కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మితే ఆగమవుతామని, మళ్ళీ మేము అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా కింద ఐదు లక్షలు బీమా, నాగుల వందలకే గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు మూడు వేల భృతి, రైతు బంధు కింద పదహారు వేలు గురుకులాల్లో సన్న బియ్యంతో రుచికర భోజనం పెడుతామన్నారు. ప్రతి ఊరిలో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు కట్టారు. ఈ



సారి జరిగే ఎన్నికలు ఒక లోకాల్ నాన్ లోకల్ మధ్య జరిగే ఎన్నికలు, నియోజకవర్గ భవిష్యత్తుని నిర్ణయించే ఎన్నికలు, దళిత బంధు నియోజక వర్గంలో అందరికీ అమలు చేస్తామని, పనిచేసే ప్రభుత్వాన్ని దీవించండని, కారు గుర్తుకు ఓటేయండని, భారీ మెజార్టీతో గెలిపించండని, రాజకీయాల్లో మాట మీద నిలబడేవారు అరుదుగా ఉంటారిన, జనం కోసం పని చేసేనేతలు తక్కువగా ఉంటారని, కోదాడ దశ, దిశ మార్చిన ఘనత ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ జిలనఆల పార్టీ అధ్యక్షులు ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ప్రస్తుతం సిటింగ్‌గా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గత నాలుగేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశారు. వేల కోట్ల రూపాయల నిధులతో రహదారులు, డ్రైన్‌లు, బ్రిడ్జిలు, సెంట్రల్ లైటింగ్, మున్సి పాలిటీల్లో డివైడర్లు, మున్సిపల్ పరిధిలో పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు 15వేల మందికి పంపిణీ చేశారు. 600 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంచారని ఆయన తెలిపారు. కోదాడ ఆసుపత్రిని 30 నుండి 100 పడకల ఆసుపత్రిగా సాంక్షన్ చేయించిన ఘనత ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కే దక్కిందని తెలిపారు. కేసీఆర్ పథకాలతో లబ్ధి పొందిన వారు మరోసారి తనకు పట్టం కడతారని, తమది చేతల ప్రభుత్వం అని, మాటలతో మాయ చేయడం తమకు చేతకాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వపర్తి శిరీష లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్, టౌన్ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, ఆయా వార్డుల కౌన్సిలర్‌లు జ్యోతి శ్రీనివాస్ యాదవ్, కోట మధుసూదన్, తిపురిశెట్టి సుశీల రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చల్లా ప్రకాష్, ఆలేటి సత్యనారాయణ, యాద సుధాకర్, నరేష్, సత్యనారాయణ, వంశీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతుచిక్కని జనం నాడి ... -అంతిమ విజయం ఎవరిదో ..?

**మునగాల, ప్రభాతవార్త :**

మునగాల మండలంలో జనం నాడి అంతు చిక్కని సంఘటన మునగాల మండలంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. గ్రామాల్లో ఓటర్లు ఎవరిని ఇబ్బంది పెట్టినట్లు ఉండకుండా పలు పార్టీల అభ్యర్థులు ప్రచారానికి వచ్చిన సమయంలో ప్రతి ఒక్కరికి స్వాగతాలు పలుకుతూ ప్రతి సమావేశంలో హాజరు అవుతున్నారు. దీంతో ఓటర్లు ఎటువైపు ఓటు వేసి అభ్యర్థులను గెలిపిస్తారనే నమ్మకం ఓటర్లపై మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులకు అంతుచిక్కడం లేదు. ఇప్పటికే మండల స్థాయి నాయకులు వారి స్వలాభాలకు ఇప్పటికే కండువాలు మార్చుకుని పార్టీలు మారడం జరిగింది. దీనికి తోడు ఓటర్లు కూడా ఏ ఒక్కరికి ఇబ్బంది పెట్టినట్లు ఉండకుండా పలు పార్టీల అభ్యర్థులు ప్రచార సమయంలో ప్రతి ఒక్కరి వెంట నమ్మపలుకుతూ ప్రచారాన్ని విజయవంతం చేస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఆశీర్వాద సభలకు, రోడ్ షోలకు భారీ జన సమీకరణలో భాగంగా పలువురు నాయకులు ద్విచక్రవాహనాలపై, ఆటోలపై, ట్రాక్టర్‌లపై, ఓటర్లను జన సమీకరించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఓటర్లు సైతం వాహనాలకు పార్టీకి వెళ్ళే సమయంలో ఆ పార్టీ జెండాను వాహనానికి కట్టి వెళ్ళారు. ఇదిలా ఉంటే అదే వాహనానికి ముందు బీఆర్ఎస్, వెనుక కాంగ్రెస్



అభ్యర్థుల గుర్తులతో వాహనం కనిపించడంతో ఓటర్లు నాడి ఏ విధంగా లెక్కేసుకోవాలో తెలియని పరిస్థితుల్లో ఉందని, పలువురు విశ్లేషకులు అయోమయానికి గురవుతున్నారు. నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఆలోచనకు గురి చేస్తుంది. గ్రామస్థాయి నాయకుల నుండి మండల స్థాయి ప్రజాప్రతినిధుల వరకు రాత్రికి రాత్రే కండువాలు మార్చుకుంటూ ఓటర్లను పక్కకు పెట్టడంతో వారు కూడా అదే పద్దతిలో ఇరు పార్టీలను మెప్పితం కోసం ఇలాంటి ప్రచారాలకు హాజరుకావడం పట్ల పలువురు రాజకీయ విశ్లేషకులు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. దీనిపై ఎన్నికల చివరి రోజుల్లో మద్యం, డబ్బు పనిచేస్తుందనే ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు మండల స్థాయి నాయకుల చేతిలో కంటే ఓటర్ల చేతిల్లోనే ఉంటుందని పలువురు తెలుపుతున్నారు.

# అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నమెంటకు రామన్నపేట విద్యార్థుల ఎంపిక

**చిట్యాల,నవంబర్ 23, ప్రభాతవార్త**



మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరిగిన అంతర కళాశాలల ఖో–ఖో బాలుర విభాగంలో రామన్నపేట ప్రభుత్వ కళాశాల టీమ్ ప్రథమ స్థానము కైవసము చేసుకుంది. ఈటీమ్ నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జె. ఈశ్వర్, జి.కృష్ణ మరియు కిషన్‌లు కోలకతాలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నమెంట్ కు ఎంపికయ్యారు. అదేవిధంగా అంతర్ కళాశాలల ఖో–ఖో బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన రేణుక, హసీనాలు తమిళనాడులో జరిగే అంతర విశ్వవిద్యాలయాల టోర్నమెంటకు ఎంపికయ్యారు, ఈవిద్యార్థిని, విద్యార్థులందరూ విశ్వవిద్యాలయాల స్థాయిలో జరిగే టోర్నమెంట్‌లకు మహాత్మాగాంధీ యూనివర్సటీ( నల్గొండ) తరపున పాల్గొంటారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులను కోచ్ సుధాకర్‌ని, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనితని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాహతఖానమ్ ప్రత్యేకంగా అభినందించి మరిన్ని విజయాలు సాధించాలన్నారు, అదేవిధంగా ఎట మంత్రి,అధ్యాపక అద్యపకేతరసిబ్బంది విద్యార్థినీ,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సత్య సాయి జయంతి వేడుకలు

**డిండి, నవంబర్ 23, ప్రభాతవార్త**



శ్రీసత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలు మండలం లోని చెరుకుపల్లి శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం అంతటా తిరుగుతూ మహా నగర సంకీర్తన, క్రొవొత్తుల ర్యాలీ, పల్లకిసేవ చేసారు సాయకాలం స్వామి భజన, విశ్వ వాళి ప్రేమకోసం స్వామి సందేశం అందించి కేక్ కట్ చేసి భక్తులు పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ఈకార్య క్రమంలో సేవ సమితి కన్వీనర్ అడపాలరాంరెడ్డి, కృష్ణయ్య, ఇంద్రారెడ్డి, శ్రీనివాస్, జంగయ్య, జంగారెడ్డి, గణేష్, సుధామణి వెంకట్ రెడ్డి, విజిత, కళావతి, సరిత, అరుణ, సువర్ణ, అంజమ్మ,లక్ష్మమ్మ లింగమ్మ, అమృతమ్మ పాల్గొన్నారు.




# ఘనంగా మహా పడిపూజ

**నడిగూడెం, నవంబర్ 23 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెంలో అయ్యప్ప మాలధారుల మండల మహా పడిపూజ బుధవారం రాత్రి అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కాసాని వెంకన్న, శెట్టి కృష్ణయ్య గురుస్వాములు, దాతల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప స్వామికి 18 కలశములతో అభిషేకాలు చేపట్టారు. హరిహరాసుర కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప భక్తులు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. 4-5 గంటల పాటు పడిపూజను నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల అయ్యప్ప మాలధారులు పెద్ద ఎత్తున తరలివచ్చి పడిపూజలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు. తీర్థప్రసాదాల వినియోగం, అనంతరం భిక్షతో కార్యక్రమాలు ముగిశాయి.

# సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి

**నడిగూడెం, నవంబర్ 23 ప్రభాతవార్త**



మండలంలోని తెల్లబెల్లి, రామాపురం, నడిగూడెం తదితర గ్రామాల్లో కోదాడ బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలన్నారు. పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్నీ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ అమలు చేసి తీరుతుందన్నారు. రూ. 400 గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకం రూ. 3 వేలు, ఆసరా పెన్షన్‌లు రూ. 5016 ఇవ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు బడేటి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి నలమాద నారాయణరావు, నాగేశ్వరరావు, బాబూరావు, బడేమియా, ఖలీల్‌అహ్మద్, చంద్రయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో తడిసిన ధాన్యం

**నడిగూడెం, నవంబర్ 23 ప్రభాతవార్త**

మండలంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసింది. పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షానికి ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. కొందరు రైతులు వరి పొలాలను కోయగా మొదలు తడిచిపోయాయి. కొందరి రైతుల ధాన్యం కళ్లాల్లోనే ఉంది. మరి కొందరు ధాన్యాన్ని ఇంటికి, మార్కెట్‌కు తరలించే క్రమంలో ఒక్కసారిగా వర్షం కురవడంతో తడిచింది. దీంతో రైతులు ధాన్యం రాశులపై పట్టాలు కప్పి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అయినప్పటికీ కింద నుండి నీరు చేరడంతో కొంత మేరకు ధాన్యం తడిచింది. నడిగూడెం, రామాపురం, రత్నవరం, బృందావనపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లో అకాల వర్షానికి ధాన్యం తడిచి ముద్ద అయింది. రహదారులపై వరద నీరు ప్రవహించింది. ధాన్యం తడవడంతో గిట్టుబాటు ధర లభించదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా సరిపడా ప్రారంభించకపోవడంతో మద్య దళారీలకే ధాన్యాన్ని అమ్మాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో రైతులు నష్టపోతున్నారు. వర్షం కురవడంతో ధాన్యం రాశులు తడిచిన కారణంగా ధర మరింత తగ్గే అవకాశం లేకపోలేదని రైతులు అంటున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని కోరుతున్నారు.



## రాబోవు ఎలక్షన్లకు సరైన ప్రణాళిక రూపొందించాలి - మీనన్

*నార్కట్‌పల్లి,నవంబర్ 23 ప్రభాతవార్త*



సమస్యాత్మక ప్రాంతాలలో ఎన్నికలు సజావుగా జరగేందుకుగాను సరైన ప్రణాళిక రూపొందించాలని ఎన్నికల అబ్జర్వర్ యుపి.క్యాడర్ ఐపిఎస్ అధికారి అడిషనల్ డిజి విజయ్ సింగ్ మీనన్ సూచించారు.ఈ నెల 30న జరుగనున్న తెలంగాణ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గురువారం మండలంలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లుగా గుర్తించిన బ్రాహ్మణ వెల్లెంల, కొత్తగూడెం గ్రామాలలో ఆయన స్థానిక సిఐ టి.మహేశ్ మరియు ఎస్సై డి.సైదాబాబులతో కలిసి ఆయా గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజలను కలిసి గ్రామంలోని సమస్యలను, ఇదివరకు జరిగిన ఘటనలను గురించి అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల సమయంలో ఎటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా ఉండే విధంగా సరైన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు.

## హుండీ ఆదాయం 32 లక్షలు

*నార్కట్‌పల్లి,నవంబర్ 23 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో గత 58 రోజులలో భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించి కానుకల హుండీలను గురువారం గట్టుపైన స్వామి వారి మహామండపంలో అనంతరం గట్టు క్రింత అమ్మవారి దేవాలయంలో లెక్కించారు.గట్టుపైన ఆలయంలో హుండీల ఆదాయం రూ.29,73,428/- రాగా, గట్టు క్రింద అమ్మవారి ఆలయంలో హుండీల ఆదాయం రూ.3,04,350/-లు మొత్తం రూ.32,77,778/-లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమాన్ని జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ కే.మహేంద్రకుమార్, నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్ .వెంకటలక్ష్మిలు పరిశీలించగా కార్యక్రమంలో నందిగామ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, ఐడిబిఐ చెర్వుగట్టు బ్రాంచి సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఖోఖో పోటీలకు జట్టు ఎంపిక

*నార్కట్‌పల్లి,నవంబర్ 23 ప్రభాతవార్త*



విశ్వవిద్యాలయాల సౌత్ జోన్ ఖోఖో పోటీలకు ఎంజియు మహిళా జట్టు ఎంపికయ్యింది.డిసెంబరు చివరి వారంలో తమిళనాడు రాష్ట్రం కేంద్రీయ విశ్వవిద్యాలయం వేదికగా జరుగనున్న దక్షిణ భారత విశ్వవిద్యాలయాల మహిళా ఖోఖో పోటీలకు ఎంజియు కు ప్రాతినిధ్యం వహించనున్న జట్టును ఎంజియు అధ్యాపకులు రమావత్ మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి, వివిధ కళాశాలల పీడీల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## నేడు తులసీ దామోదర కల్యాణం

### ద్వాదశి సందర్భంగా అన్నదానం

*కట్టంగూర్, నవంబర్ 23, ప్రభాతవార్త*

కార్తీక శుద్ధ ద్వాదశి చిలుక ద్వాదశి సందర్భంగా స్థానిక శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో శ్రీ తులసీ దామోదర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

# అభివృద్ధి చేశాను మరోసారి ఆశీర్వదించి గెలిపించండి

### .... బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల

*నాంపల్లి,23నవంబర్,ప్రభాతవార్త:*



పూటకోపార్టీ మార్చే బిజెపి , కాంగ్రెస్ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. నాంపల్లి మండలంలోని నర్సింహహులుగూడెం, రాందాస్‌తండా, పెద్దాపురం , తిరుమలగిరి, మల్లపు రాజుపల్లి , తుంగపాడు, టిపి గౌరారం , లింగోటం, వడ్డేపల్లి , చిట్టెంపాడు దామర, నేరళ్లపల్లి తదితర గ్రామాలలో గురువారం ఆయన పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందినవారు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. మండలంలోని దేవత్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా,వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఉన్న ఉత్సాహం చూస్తుంటే మూడోసారి తాను భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి చేరాయని, నియోజకవర్గంలో ఉన్న ప్రజలంతా సంక్షేమ పథకాల లబ్దిదారులే అన్నారు. ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను , మరోసారి గెలిచి చేసే అభివృద్ధి పనులను వివరించారు.గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకనే ప్రజల బాగుకోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారి మూడోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడం కోసం ప్రజలు ఉత్సాహం తో ఉన్నారన్నారు. ఉచిత కరెంటు, తాగునీరు. కళ్యాణలక్ష్మి, రెవెన్యూ డివిజన్, కుల వృత్తులకు తోడ్పాటు , బిసి బందు,దళితబంధు, తదితర అనేక పథకాలు ప్రజలందరికీ అందజేయడం జరిగిందని ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పని చేసిన ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉన్నారని, మునుగోడులో తన గెలుపు ఖాయం అన్నారు.పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయడం కోసం కారుగుర్తుకు ఓటు వేసి తనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహా రావు ,ఎంపిపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి ,మండల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు ఖాయం : కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి

*నాంపల్లి,23నవంబర్,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏక కాలంలో 2లక్షల రుణమాఫి,యువతకు ఉద్యోగాలతో పాటు ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తుందని మునుగోడు మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఫకీర్‌పురం, సుంకిశాల, బిటిపురం, ముష్టిపల్లి, రాజ్యాతండా, దేవత్‌పల్లి , రేఖ్యాతండా తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఆయా గ్రామాలలో ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చెయ్యిగుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.మునుగోడు నియోజకవర్గంపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు పథకాలతో యువతకు ,రైతులకు , మహిళలకు అన్ని వర్గాలవారికి న్యాయం జరుగుతుందని అన్నారు రైతులకు ఏకకాలంలో రుణమాఫి, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 5వందలకే గ్యాస్‌సిలిండర్,ఇందిరమ్మఇండ్లు, తదితర పథకాలు అమలు చేయడం జరగుతుందని తెలిపారు.ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పునసన కైలాస్ నేత, జడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కొమ్ము భిక్షం,పూల వెంకటయ్య, రఘుపతిరెడ్డి, శీలం జగన్మోహన్‌రెడ్డి, గజ్జల శివారెడ్డి, వైస్ ఎంపిపి పానుగంటి రజనీ వెంకన్న గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిపని అంజాచారి, మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్ యాదవ్, నారోజు సైదాచారి, బొల్లంపల్లి విష్ణువర్థన్‌రెడ్డి.రాజవర్ధన్‌రెడ్డి, కత్తి రవీందర్‌రెడ్డి,పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు , ఎంపిటిసిలు,బుజ్జి చందులాల్, చంద్రమౌళి, రాగిపని ధనుంజయ చారి, గుండాల అంజయ్య, దీప్లా నాయక్,నీల రవి, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలక్కపై భౌతిక దాడి హేయమైన చర్య

### ...బోయిని చంద్రమౌళి

*దేవరకొండ,23నవంబర్,ప్రభాతవార్త:*



కొల్లాపూర్ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న దళిత నిరుద్యోగ యువతి శిరీషపై జరిగిన దాడిని మాల మహానాడు తీవ్రంగా ఖడిస్తుందని దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బోయిని చంద్రమౌళి అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రజాస్వామ్య దేశంలో దళిత యువతి స్వేచ్ఛగా ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని,అభ్యర్థి కుటుంబ సభ్యులపై భౌతిక దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేయడం శోచనీయమన్నారు. యువతిని పోటీలో లేకుండా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.యువతికి వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేక దాడులు చేస్తున్నారని , దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పోలీసులు , ఉన్నతాధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని , వారి కుటుంబానికి రక్షణ కల్పించాలని అన్నారు. దాడిని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని మాలమహానాడు కోరుతుందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో దాడులు చేయించినవారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను కోరారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

*పెద్దవూర, నవంబర్ 23 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్ఐ అజ్మీరా రమేష్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని జరుగుతున్న నేరాలు తల్లిదండ్రులు పాటించాల్సిన నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసాంఘీక కార్యకలాపాలైన మద్యం, గంజాయి, గుడుంబా వంతి మత్తు పదార్థాల వల్ల మనిషి వాటికి బానిసై తను ఏం చేస్తున్నాడో తెలియక నేరాలు చేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కావున విద్యార్థులైన మీరు మీ తల్లిదం డ్రులని, మీ అన్నలని , యువకులను వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత విద్యార్థులే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు తరి రాము, ఉపాధ్యాయులు రామోహన్, శైలజ, రమాదేవి, కృష్ణయ్య, శంకర్, నాగరాజు, చంద్రమణి, రాజ్యలక్ష్మి, సరోజిని, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో ఏకాదశి నగర సంకీర్తన

## రామకృష్ణ సాయి మందిరంలో సామూహిక భావానంద అష్టకం మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం



**రాజాపేట ప్రభాతవార్త:**

శ్రీ రామ కృష్ణ సాయి మందిరంలో గురువారం ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతోఁ గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామివారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామివారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామివారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. నగర సంకీర్తన భక్తులకు దాత నల్ల శేఖర్ పద్మ దంపతులు ప్రసాదం ప్రత్యేక బహుమతులను అందజేసారు, మార్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తనం నిర్వహించడం జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. కార్యక్రమంలో అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, నాల్ల శేఖర్, పెద్ది సంతోష్, ఎక్కల దేవి సోమరాజు, బెజగం శ్రీనివాసులు, ఆడెపు శేఖర్, కోనూరు బిక్షపతి, నంగునూరి రాజు, ఉప్పల రమేష్, పెద్ది మహశ్రీ తదితరులు ఉన్నారు. తీర్ధ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఏకాధవి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. గురువారం ఏకాదశి సందర్భంగా ఆలయంలోని దేవతామూర్తులకకు దాత పాము కుంట గ్రామానికి చెందిన సుంకు సతీష్ రెడ్డి, సంతోషి హర్షవర్ధన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డిలచే పూలమాలల అలంకరణ చేశారు. ఆలయంలో కుటుంబ సభ్యుల పేరున దాత కుటుంబం సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని, గోత్రనామాలతో అష్టోత్తర పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. వచ్చిన భక్తులకు నాళ్ల శేఖర్ ప్రత్యేక బహుమతులు అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై శిరిడిలో మొక్కులు

**మోత్కూరు, ప్రభాతవార్త :**

తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల శామ్యూల్ గెలుపు కొరకు షిరిడిలో మొక్కు కోసమై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పయనమయ్యారు. మోత్కూరు మున్సిపాలిటీలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చింత గణేష్, డా.రఘువర్ధన్ ఆధ్వర్యంలో గురువారం షిరిడి యాత్ర మందుల సాములు గెలుపు కోసం వెలుస్తున్న వారికి యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గొలుసుల దుర్గయ్య, అలకుంట్ల శ్రీను, అవిలయ్య, నర్సింహా, రాజు, ఊర సోమయ్య, యాదగిరి, పాల్గొన్నారు.



# అడ్డగూడూరులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం




**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల గురువారం అడ్డగూడూరు మండలంలో పర్యటించారు. ఇందులో భాగంగా డీ.రేపాక, కంచనపెల్లి, బొడ్డుగూడెం, చౌళ్ళరామారం, చిన్నపడిశాల, జానకీపురం, చిర్రాగూడూరు, కోటమర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో అమలు చేసి చూపిస్తామని పేర్కొన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. చౌళ్ళరామారంలో ఎన్నికల ప్రచారంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రచార రథంపైకి వెళ్ళే దగ్గర కాంగ్రెస్‌లోని రెండు వర్గీయుల మధ్యన ఘర్షణ జరిగింది. ఘర్షణలో గాయపడిన కమ్మంపాటి సురేష్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య, వైస్ ఎంపీపీ దైద పురుషోత్తంరెడ్డి, నాయకులు వల్లంబట్ల పూర్ణచంద్రరావు, రాచకొండ రమేష్, ఇటికాల చిరంజీవి, చిత్తలూరి హనుమంతరావు, నిమ్మనగోటి జోజి, నిరంజన్‌రెడ్డి, గుండిగా జోసెఫ్, పర్రెపాటి యుగేందర్, నానుబోతు సమ్మయ్య, దర్శనాల సతీష్, సీపీఐ నాయకులు చెడే చంద్రయ్య, ఆయా గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సదర్ సమ్మేళన ఉత్సవాలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో గురువారం యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళన ఉత్సవాలను మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్ సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల యాదవ సంఘం అధ్యక్షుడు సీతరాజు మాట్లాడుతూ.. యాదవ కులస్తుల సాంప్రదాయాలకు ప్రత్యేకగా ఇట్టి సదర్ సమ్మేళనం ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ నారాయణ యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నమూనా ఈవీఎంతో గొంగిడి సునీత గెలుపుకై ప్రచారం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఓటర్లకు చూపిస్తూ జోరుగా సాగింది. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం రేగు సిద్ధులు, బిల్ల శ్రీనివాసులు, సట్టు తిరుమలేశ, సంధిల భాస్కర్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, ఎడ్ల బాలలక్ష్మి, ఆడెపు రమాదేవి, ఎర్రగోకుల రాజు, మంచాల వీరేశం, చంద్రయ్య, గుర్రం నరసింహులు, మోత్కుపల్లి ప్రవీణ్, బిళ్ళకుదురు రాజు, సట్టు సిద్ధులు, గొల్లపల్లి సాయి, మాడిశెట్టి సత్యనారాయణ, బిల్లకుదురు రాజు, ఎర్ర గోకుల కృష్ణ, సకినాలు ఉపేందర్, గుంటి రాజయ్య, సిరి రంగ మహేష్, గజ్జల రాజు, కోయ బాలరాజు, చింతల కోటయ్య, గుర్రం బాబు పాల్గొన్నారు.



యాద్రాద్రి భువనగిరి వార్త

## కుంకుమ తిలకం దిద్దుతూ ఓటును అభ్యర్ధించిన కిషోర్ సతీమణి



**మోత్కూరు, ప్రభాతవార్త :**

ఇంటింటికి గడపగడపకు కలిసి తిరుగుతూ ప్రతి మహిళా ఓటర్‌కు కుంకుమ తిలకం దిద్దుతూ తన భర్త తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిషోర్‌కుమార్‌ను మూడవ సారి గెలిపించాలని కోరుతూ మోత్కూరు మున్సిపాలిటీలోని ప్రతి బజారులో, ప్రతి కాలనీలో కిషోర్ సతీమణి కమల గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. జంగాల కాలనీ, రజక గుడి బజారు, పోతాయిగడ్డ భారీ సంఖ్యలో మహిళలతో ప్రచారం నిర్వహించి ఓటును అభ్యర్ధిఇంచారు. కేసిఆర్ సంక్షేమ పథకాలు గాధరి కిషోర్‌కుమార్ చేసిన అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి ఏదో రకంగా లబ్ది పొందిన కుటుంబాలను ఆప్యాయంగా ఓటును అభ్యర్ధించారు. గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా పనిచేసి అనుభవం ఉన్న నియోజకవర్గంలో తెలియకుండా చిన్న చిన్న తప్పిదాలు జరిగిన ప్రజలు ఆలోచించి మన్నించి తన భర్తను ఆదరించాలని ఆమె కోరారు. స్థానిక మహిళలు కూడా ఆప్యాయంగా అనురాగంతో మంగళహారుతులతో గాధరి కమలకు నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు దబ్బేటి శైలజ, మున్సిపల్ కౌన్సిలర్‌లు లంకల సుజాత, పురుగుల వెంకన్న, మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత, పట్టణ మహిళా అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతి, సెంటెన్స్ విజయ, కమల, గనగాని శైలజ, ఉషారాణి, పురుగుల సరిత, పుష్ప, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి గెలుపుకై తనయ విస్తృత ప్రచారం

### -బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించిన గొంగిడి సునీత కూతురు అంజనీరెడ్డి

**మోటకొండూర్, ప్రభాతవార్త :**

మోటకొండూర్ మండలం కేంద్రంల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోట్ల యాదవ్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కూతురు అంజనీరెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని వివిద గ్రామాలలో బీఆర్ఎస్ ఆపర్టీ నాయకులు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ళ ఇందిరా, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చామల ఉదయ్‌చందర్‌రెడ్డి, భూమండ్ల సుధీర్, భూమండ్ల ఐలయ్య, మహిళా మండల అధ్యక్షురాలు బోలగాని నాగమణి మోహన్‌గౌడ్, సింగిరెడ్డి, నర్సిరెడ్డి, పైళ్ళ బంగారురెడ్డి, ఎగ్గిడి కృష్ణ, నర్సింగ్‌యాదవ్, జంగారెడ్డి, బోట్ల నరసింహా, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.



# వైభవంగా విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం

మాచారంలో వెల్లివిరిసిన భక్తి పారవశం

పెన్‌పహాడ్, నవంబర్ 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని మాచారం గ్రామంలో దాతలు అందించిన కోటి రూపాయల సహాయంతో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం మూడవ రోజైన గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు ఇరువంటి వెంకటరమణ, సత్యనారాయణ శర్మ, నరేందర్ శర్మ, బాస్కర్ శర్మ బృందం చేత విగ్రహాల ప్రతిష్టాపన వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పుణ్య వచనం, గోపూజ మూల మంత్ర హోమంలు, రక్షా హోమం యంత్ర ప్రతిష్టాపన బింద ప్రతిష్టాపన, ఆంజనేయ, ముత్యాలమ్మ, పోతురాజు, ధ్వజస్తంభ ప్రతిష్టాపనతో పాటు నవగ్రహాల ప్రతిష్టాపనను అత్యంత భక్తి శ్రద్దలతో వేద మంత్రాల నడుమ నిర్వహించారు. దీంతో పాటు సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రక్తంగా నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ సందర్భంగా విచ్చేసిన భక్తులతో దేవాలయం పోటెత్తింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తులు సీతారామ లక్ష్మణ ఆంజనేయ వేషధారణగావించి భక్తులను అలరించారు. దీంతో మాచవరం గ్రామంలో భక్తి బావం వెల్లి విరిసింది. మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు నూతనంగా నిర్మించిన దేవాలయానికి రెండు లక్షల రూపాయల విరాళాలు అందించారు. ఆలయానికి విచ్చేసిన



ప్రముఖులకు స్థలాన్ని అందించిన స్థల దాతలకు మాల దారణ గావించిన స్వాములకు ఆలయ కమిటీ సభ్యులకు గ్రామపంచాయితీ సర్పంచ్‌తో పాటు పాలకవర్గానికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులకు గ్రామపంచాయితీ సర్పంచ్‌తో పాటు పాలకవర్గానికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, స్థానిక సర్పంచ్ బొల్క బొబ్బయ్య, సైదమ్మ, విగ్రహాల దాత గ్రంది వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు, వివిద పార్టీల నాయకులు భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు

ఆలేరు, నవంబర్ 23, ప్రభాతవార్త:



రాష్ట్ర అభివృద్ధి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు ఎక్కువగా వస్తున్నాయని డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం రోజున యాదగిరిగుట్ట గొంగిడి నిలయంలో, ఆలేరు స్థానిక కమలమ్మ జనార్దన్ ఫంక్షన్‌హాల్లో ఆలేరు మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణయాదవ్, యూత్ పట్టణ సెక్రటరీ జనరల్ జింకల భరత్ ఆధ్వర్యంలో, ఆలేరు 12వ వార్డు నుండి కాంగ్రెస్ యూత్ నాయకులు 30 మంది అభివృద్ధికి ఆకర్షితులై గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు రాచర్ల నర్సింహులు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ నిర్వహణ కార్యదర్శి బోఫు సంతోష్, వార్డు కౌన్సిలర్ దాసి నాగలక్ష్మీ సంతోష్, ఆధ్వర్యంలో గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి, వెంకటేష్, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ఆడెపు బాలస్వామి, ఎండి పయాజ్, బైరి మహేందర్, అంజన్, ఆలేటి అనిల్, ఎండి రియాజ్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో గూలాబీ జెండా ఎగరాలి

వేములపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త: మీ అందరి బాగు కోసం బడుగు బలహీన వర్గాల అభ్యునతికి నిరం తరం పరితపించే పెద్దాయన బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుని భారీ మెజార్టీతో గెలిపించి మిర్యాలగూడలో గులాబీ జెండా ఎగురవేయాలని ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యువనేత నల్లమోతు సిధార్థ అన్నారు. బుధవారం మండలంలోని ఆమనగల్లు, రావులపెంట, సల్కునూరు, మంగాపురం గ్రామాల్లో పర్యటించి బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలతో సమావేశాలు నిర్వహించి ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ గెలవగానే బిసి, ఎస్సీల అసైన్డ్ భూములకు సంపూర్ణ యాజమాన్య హక్కు కల్పిస్తామని, దీంతో వారి భూములను అమ్ముకోవచ్చు, కొనుక్కోవచ్చు, బ్యాంకుల ద్వారా రుణం తీసుకోవచ్చు అని అన్నారు. అదేవిధంగా మహిళా శక్తిని ప్రోత్సహిస్తూ



ప్రతి ఊర్లో రాణిరుద్రమ్మ సమ్మక్క సారలమ్మల పేర్లతో మహిళా సమైఖ్య భవనం నిర్మిస్తామన్నారు. దేశానికి అన్నం పెట్టే రీతిలో తెలంగాణ ప్రభుత్వం ఎదిగిన తరుణంలో తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తామన్నారు. 24 గంటల కరెంట్ బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా 3గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందన్న కాంగ్రెస్ ప్రభుత్వం కావాలో ప్రజలే నిర్ణకించుకోవాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, అంకెపాక రాజు , సాయిని సైదులు, చిర్ర మల్లయ్యయాదవ్, ఎంపిటిసి గడ్డం రాములమ్మవెంకన్న, మేక లలితరవి, సంద్యాల శ్రీరాంరెడ్డి, మాజీ ఏఎంసిడైరెక్టర్ పేరాల కృపాకర్‌రావు, జయరాజ్, ప్రసాద్, పాపయ్య, చంద్రయ్య, కృష్ణ, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల మద్దతు మందుల సామెల్‌కే

శాలిగౌరారం 23 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గ శాలిగౌరారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామెల్‌ను గెలిపించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునిల్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో మాదిగ సామాజిక వర్గం ఓట్లు దాదాపు 60 వేలకు పైగా ఉన్న ఈ నియోజకవర్గంలో మాదిగలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో మాదిగలపై ఎన్నో కేసులు, ఎన్నో దాడులు చేయించిన గాదరి కిషోర్‌కు మాదిగలు బుద్ధి చెప్పాలన్నారు. శాలిగౌరారం మండలంలో మూడు ఎస్‌సి ఎంపిటిసి స్థానాల్లో కనీసం ఒక్క మాదిగ బిడ్డకు అవకాశం ఇవ్వలేదు ఇది మాదిగలపై వివక్ష కాదా, తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న మాదిగ సర్పంచ్‌లకు కూడా గౌరవం ఇవ్వకుండా ఆయన సామాజిక వర్గానికి చెందిన వారితో పరిపాలన చేస్తూ మాదిగ సర్పంచ్‌లను అవమానపరిచింది వాస్తవం కాదా అని విమర్శించారు. వలస వచ్చిన గాదరి కిషోర్‌ను పంపించి స్థానికుడైన మాదిగ సామాజిక వర్గానికి చెందిన మందుల సామెల్‌ను గెలుపు కోసం మాదిగలను ఏకం చేద్దాం, ఈ ఎన్నికల్లో ఎవరు ఎన్ని లాబీయింగ్ చేసిన వాటిని చిత్తు చేసి మందుల సామెల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జీ ఎర్ర రాములు, పోలేపాక దాస్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు సిరివంగి పరమేష్, వంగమర్తి గ్రామ అధ్యక్షులు అయిలపాక అనిల్. పరమేష్, భిక్షం, రమేష్, గోర్ల సాలు, బట్టు శ్రీను, బట్టు బాలస్వామి, ఇజ్రాయెల్, ఉడుగు మహేష్, తుడి ప్రవీణ్, సురారపు రామనర్సు, మల్లెపాక శ్రీకాంత్, మల్లెపాక శ్రీను, పోయిలపాక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు, అందని ఇల్లు లేదు: మహేందర్‌రెడ్డి

ఆలేరు, నవంబర్ 23, ప్రభాతవార్త: ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పథకాలు అందని ఇల్లు అంటూ ఏదీ లేదని డీసీసీబీ చైర్మన్ డెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక కమలమ్మ జనార్దన్ ఫంక్షన్ నియోజకవర్గం స్థాయి, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళన మహాసభ కాస్యగల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే ఎక్కడ లేని విధంగా సబండ వర్గాల ప్రజలు అధికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా సబండ వర్గాల ప్రజలు అధికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అదే తరహాలోనే రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు పథకం కేసీఆర్ ప్రవేశపెట్టి వారికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే చెందుతుందని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ మాట్లాడుతూ పేదింటి



ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ ద్వారా 1 లక్ష 1,016 అందిస్తున్నారని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే సునీత గుర్తు కారు గుర్తుకు ఓటు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కూరెల్ల రమేష్, కందుల శంకర్, మాజీ ఎంపీపీ కాసగల్ల అనసూయ, భూష మహేష్, గ్యాదపాక నాగరాజు, సంఘీ స్వామి, రంగాపురం స్వామి, సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితుడికి పరామర్శ

త్రిపురారం,23నవంబర్,ప్రభాతవార్త:మండల కేంద్రానికి చెందిన పజ్జూరి సైదులుకు ఇటీవల కాలు విరగడంతో గురువారం ఆయనను ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిసి పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంకట జిల్లా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయన, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీను, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకట్‌రెడ్డి, జహంగీర్, వెంకటేశ్వర్లు, సురేష్,నరేష్, రవి, అజయ్, సైదులు,తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను విమర్శించే

అర్హత బీర్ల ఐలయ్యకు లేదు

రాజాపేట ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌ను విమర్శించే అర్హత బీర్ల ఐలయ్యకు లేదని రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి సట్టు తిరుమలేశ అన్నారు. గురువారం ఆయన రాజాపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెంటనే బీర్ల ఐలయ్య క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ నాయకుడైన బీర్ల ఐలయ్య కొనసాగుతన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎవరో ఆయనకు గుర్తులేదా అన్నారు.

# మిర్యాలగూడను మరింత అభివృద్ధి చేస్తా..మరోసారి అశ్వీరదించండి

## హారతులిచ్చి కోలాటాల ప్రదర్శనలతో ఘన స్వాగతం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు



**మిర్యాలగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిస్వార్థంతో సేవ చేస్తున్న..మరోసారి అశీర్వదించండి..ప్రజలు ఇచ్చిన బలంతో పట్టణంలో అద్భుతమైన ప్రగతి సాధించాం..అని మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని బంగారుగడ్డ, ఏడుకోట్లతండా, భాగ్యనగర్‌కాలనీ, రాంచంద్రగూడెం తదితర ప్రాంతాల్లో బిఅర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రగతియాత్ర నిర్వహించారు. అయా ప్రాంతాల్లో గులాభి శ్రేణులు,అభిమానులు, ప్రజలు స్వచ్ఛందంగా కదలివచ్చారు. మహిళా కోలాట బృందం పాటలు పాడుతూ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. కళాకారుల బృందం తెలంగాణ ఉద్యమ పాటలు పాడుతూ , నృత్యాలు చేస్తూ ప్రజలను అకట్టుకున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే భాస్కర్‌రావును పూలమాలలతో ముంచెత్తారు. పూల వర్షం కురిపించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ జరుగుతున్న అభివృద్ధిని కొనసాగించడానికి మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, కౌన్సిలర్లు కుర్ర చైతన్యకోటేశ్వర్‌రావు, రాణి, స్వర్ణలతవజ్రం, మాజీ కౌన్సిలర్ మాజీద్, నాయకులు వింజం శ్రీధర్, పూనాటి లక్ష్మినారాయణ, మస్తాన్, బాలె సాహెబ్, దయాకర్‌రెడ్డి, చాంద్‌పాషా, గోపాలకృష్ణ, హబీబ్, మౌజంఅలీ, నాగభూషణం, జాని, ఫహిమోద్దీన్, సాధినేని శ్రీనివాస్‌రావు, దినేష్, నూనె రవికుమార్, బక్కయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి మూడవసారి బీఆర్ఎస్‌ను గెలిపించండి : గొంగిడి



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** ఆలేరు నియోజకవర్గంలో గత తొమ్మిదిన్నర ఏండ్ల నుండి జరిగిన అభివృద్ధిని చూసి మూడవసారి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డీసీసీబీ చైర్మన్ ఎస్కాబ్ ఉపాధ్యక్షుడు గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పల్లెర్ల, లింగరాజుపల్లి, నర్సాపురం, దుపెల్లి, ఆత్మకూరు, రాఘవాపురం, కూరెళ్ల గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలో బస్వాపురం, గంధమల్ల రిజర్వాయర్‌ల ద్వారా సాగు, త్రాగునీటిని అందిస్తున్నామని గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కృషి చేసినట్లు ఆయన వివరించారు. బిక్కేరు వాగుపై చెక్‌డ్యాములు నిర్మించి భూగర్భజలాల పెంపుదలకు కృషి చేశామన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ గతంలో లేని విధంగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఢిల్లీ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలతో ఒరిగేది ఏమీ లేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, నాయకులు సుదగాని హరీష్‌శంకర్‌గౌడ్, స్థానిక ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యాస ఇంద్రారెడ్డి, నాయకులు కోరె భిక్షపతి, భాషబోయిన ఉప్పలయ్య, గడ్డం దశరథ, స్థానిక నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాలు నాయకులు, పాల్గొన్నారు.

# ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

## టిఆర్ఎస్ అభ్యర్థి భగత్ కుమార్

**త్రిపురారం, 23నవంబర్, ప్రభాతవార్త:** దివంగత నేత తన తండ్రి నోముల నర్సింహయ్య మరణానంతరం ఎంతో ఆధరించి అభిమానించి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించడంతో మీ రుణం తీర్చుకునేందుకు అందరికి అందుబాటులో ఉంటూ గత రెండున్నర ఏళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని , అదే అభివృద్ధి కొనసాగించేందుకు మళ్లి తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని నాగార్జున సాగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కోరారు. ఎన్నికల ప్రచారంలోభాగంగా చేపట్టిన ప్రగతియాత్ర కార్యక్రమంలో మండలంలోని చెన్నాయి పాలెం,అల్వాల్‌పాడు, మాటూరు, సత్యంపహాడ్ తండా, బొర్రాయి పాలెం , అప్పలమ్మగూడెం, రాజేంద్రనగర్,తదితర గ్రామాలలో ఎమ్మెల్సీ,ఎన్నికల ఇన్చార్జ్ మంకెన చిన కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ,సాగర్ ఎన్నికల ఇంచార్జ్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ , ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలతో కలిపి పాల్గొన్నారు. అనంతరం ఆయన పలు గ్రామాలలో జరిగిన సమావేశంలో మాట్లాడతూ గత పదేళ్లుగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజాస్పంధన కోరారు. సభికులు హర్షాధ్వానాల మద్య సంఘీభావం ప్రకటించారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వచ్చి కాంగ్రెస్ వాళ్ల చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మకుండా , కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కారు చీకట్లే అన్న నిజాన్ని గ్రహించి వారికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రకటించిన భారాస ఎన్నికల ప్రణాళికను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలలో



కారుగర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అంతకుముందు ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన తండాలను గూడాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా చేసి వారి పాలన వారే చేసుకోవడంతో పాటు గిరిజనులకు విద్య ఉద్యోగ రంగాలలో 10శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బిఆర్ఎస్‌దే అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రతి పల్లెలో కోలాటాలు,నృత్యాలు, పూలమాలలో ఘన స్వాగతం పలికారు. పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బి.నరేందర్, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, నాయకులు రాంచంద్రయ్య, కామర్ల జానయ్య, పామోజు వెంకటాచారి,మాధ దనలోక్మ, కలకొండ వెంకటేశ్వర్లు, రైతుబంధు జిల్లా సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు .ఎంపిటిసిలు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు , నాయకులు, తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్‌కి ఎంపికైన విద్యార్థికి సన్మానం



**నాగారం 23 ప్రభాతవార్త**

నాగారం మండల కేంద్రానికి చెందిన దున్నపోతుల మణికుమార్ అనే విద్యార్థి అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి క్రికెట్‌కు ఎంపికవగా బుధవారం రాత్రి డిఎస్పి అభ్యర్థి దాసరి బాలస్వామి విద్యార్థిని పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయరామరాజు, చిప్పలపల్లి నాగార్జున, శేఖర్, నరేష్, శ్రీనివాస్, మల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి పట్టణ వాసుల నీరా"జనం"





## -మంగళహారతులతో ఘనస్వాగతం

**వలిగొండ, ప్రభాతవార్త :** భువనగిరి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గురువారం ప్రచారంలో భాగంగా వలిగొండ పట్టణంలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తుండగా పట్టణ మహిళలు మంగళహారుతలతో ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట కదిలి ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా పట్టణ ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి వార్డులోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గత 2018 ఎన్నికల్లో వలిగొండ బిడ్డగా ఆశీర్వదించి మెజార్టీ ఇచ్చిన వలిగొండ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఒక పట్టణమో ఒక మండలం మెజార్టీ ఇచ్చిదంటే పట్టణ ప్రజలకు నేనంటే ఎంత ఇష్టమో నాకు తెలుసునని, అయిన కొద్ది తేడాతో ఓడిపోయాయని, ఓడిపోయినా కూడా పట్టణ ప్రజలను మండల ప్రజలను మర్చిపోకుండా సేవ చేస్తూనే ఉన్నానని అన్నారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ వీచింది అయినా కొద్ది తేడాతో ఓడాం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్‌పై ప్రజలు విరక్తి చెంది, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధం అయ్యారని, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే కావున నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధిని వలిగొండ నుండే ప్రారంభించి మండలాన్ని, పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానన్నారు మీ ఊరి బిడ్డను ఆశీర్వదించండని పట్టణ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, స్థానిక సర్పంచ్ బొళ్ళ లలిత శ్రీనివాస్, పల్లెర్ల భాగ్యమ్మరాజు, ఎమ్మె లింగస్వామి, శేఖర్, భవాని ప్రసాద్, పాండరి, బత్తిని లింగయ్య, పబ్బు సురేందర్, శ్రీరాములు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, కుంభం అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

జిల్లాలోని ఆరు నియోజకవర్గాలైన నల్లగొండ, మిర్యాలగూడ, నకిరేకల్, దేవరకొండ, మునుగోడు, నాగార్జునసాగర్ లలో ఈనెల 30వ తేదీన ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఓటర్ సమాచార స్లిప్‌ను బిఎల్ఓల నుంచి నుండి పొందాలన్నారు. కేవలం ఓటర్ స్లిప్ మాత్రమే ఉంటె ఓటు వేయడానికి అనుమతించరన్నారు. ఎన్నికలలో ఓటు వేయడానికి ఎపిక్ (ఓటర్ ఐడీ) కార్డు లేదా ఆధార్‌కార్డు, యంఎన్ఆర్ఈజీఎస్ జాబ్ కార్డు, పోస్టాఫీస్ లేదా బ్యాంక్ జారీ చేసిన ఫొటోతో ఉన్న పాసుబుక్, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఆర్‌జిఐ జారీ చేసిన ఎన్‌పిఆర్ స్మార్ట్‌కార్డు, ఇండియన్ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పింఛన్ మంజూరు డాక్యుమెంట్, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపుకార్డు,ఎమ్మెల్యే,ఎంపీ,ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికార గుర్తింపు పత్రం,దివ్యాంగుల



ఐడెంటిటీ కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డును ఓటర్ సమాచార స్లిప్ ను పోలింగ్ కేంద్రంలో చూపించి పోలింగ్ బూత్ లోకి ప్రవేశించాలని తెలిపారు. క్యూపద్ధతిలో పోలింగ్ బూత్ లో అడుగుపెట్టిన వెంటనే అక్కడి పోలింగ్ అధికారికి గుర్తింపు కార్డును ఓటర్ సమాచార స్లిప్ ను చూపా లన్నారు. ఆ అధికారి ఓటరు సీరియల్ నెంబర్, పేరు చదువుతారన్నారు. పోలింగ్ ఏజెంట్లు వారి వద్ద ఉన్న లిస్టులో వివరాలు సరిచూసుకుంటారు. ఆ తర్వాత మరో అధికారి ఓటరు ఎడమ చేతి చూపుడు వేలిపై ఇంకుతో గుర్తు పెడతారు. రిజిస్టర్లో సంతకం చేసిన అనంతరం ఓటర్ స్లిప్పు ఇస్తారని, ఆ స్లిప్పు తీసుకుని మరో అధికారి ఈవీఎం కంట్రోల్ యూనిట్ బ్యాలెట్ బటన్ నొక్కుతారన్నారు. దీంతో ఓటింగ్ కంపార్ట్మెంట్ లోనికి రాగానే బ్యాలెట్ యూనిట్ రెడీ అయి లైట్ వెలుగుతుందన్నారు. ఈవీఎంలో ఓటు వేయాలనుకునే అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న నీలం రంగు బటన్ నొక్కితే చిన్న ఎర్ర బల్బు వెలిగి బీప్ మని శబ్దం వస్తుంది. అనంతరం వివి ప్యాట్ లో 7 సెకండ్ల వరకు స్లిప్ వస్తుందని, దీంతో ఓటింగ్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఇతర వివరాల కొరకు ఓటర్‌గైడ్‌ను చదివి అవగాహన పొందాలన్నారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్ఫోన్లు, కెమెరాలు, ల్యాప్టాప్లను, మొదలగు ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరని,దివ్యాంగుల కోసం పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ప్రత్యేకంగా ర్యాంపులు, క్యూలు, వీల్ చైయిర్లో పాటు బ్రెయిలీ లిపితో కూడిన ఈవీఎంలు, బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేశామన్నారు.

# నేత్రపర్వంగా దశమ ఏకాదశ శ్రీలక్ష్మీనారాయణ స్వామి మహా యజ్ఞం

*కట్టంగూర్, నవంబర్ 23, ప్రభాతవార్త*

లోక సుభిక్షాన్ని కాంక్షిస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఏకైక శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంగా వాసికెక్కిన కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో గురువారం ఏకాదశి ఏకాదశి శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారి మహాయజ్ఞ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నేత్రపర్వంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం ఏడాది పాటు ఏకాదశి పర్వదినం రోజున శ్రీలక్ష్మీ నారాయణస్వామి వారి మహా యజ్ఞాన్ని నిర్వహించాలని సంకల్పించి శ్రీకారం చుట్టిన ఈయజ్ఞ క్రతువు గురువారం నాటి ఏకాదశి తో ఏకాదశ (11వ) యజ్ఞాలు పూర్తయ్యాయి. ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య యాగ క్రతువును జరిపించారు. ఈసందర్భంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి మహాలక్ష్మి అమ్మ వారికి, జగన్మాత కనకదుర్గాదేవి,శ్రీచక్రం, శివలింగానికి పంచామృతాభిషేకాలను భక్తి ప్రపత్తులతోచేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ కార్తీక మాసం ఏకాదశి పర్వదినం రోజున లక్ష్మీనారాయణ స్వామివారి మహా యజ్ఞం నిర్వహిస్తే సకల పాపాలు హరించి పుణ్యఫలం సిద్ధిస్తుందన్నారు. 24న శుక్రవారం ద్వాదశి రోజున శ్రీ తులసీ



దామోదర కళ్యాణాన్ని వైభవంగా జరిపించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. యజ్ఞ కార్యక్రమంలో భక్తులు రామడుగు శశిరేఖ,కొత్త శోభ, బండారు నాగమ్మ,గుండు స్వరూప, కోమటి పారిజాత, కొంపెల్లి మంగమ్మ, జెల్లా ఇందిరమ్మ, దోరేపల్లి పద్మ, కాపుగంటి రాజ్యం, రెడ్డిపల్లి సైదులు,బండారు అరుణ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే పేదలకు న్యాయం: జయవీర్‌రెడ్డి

*పెద్దవూర, నవంబర్ 23 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పాలనలోనే పేదలకు న్యాయం జరిగిందని నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారం, నిమ్మనాయక్‌తండా, పొట్టేవానితండా, తుంగతుర్తి, తెప్పలమడుగు, లింగంపల్లి, పెద్దగూడెం, కొత్తగూడెం, గర్నెకుంట, బట్టుగూడెం గ్రామాల్లోని ప్రజలు , మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాలతో, కోలాట విన్యాసాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను 100రోజులలో అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేద ప్రజల సంక్షేమం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారు. అమరుల తల్లిదండ్రులకు రూ.25వేల పెన్షన్ ఇస్తుందన్నారు. అమరుల కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం, 250గదరపు గజాల ఇంటి స్థలం ఇస్తుందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులకు ఫీజు రియంబర్స్‌మెంట్ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పబ్బు గిరి, అలుగుబెల్లి ఉపేందర్‌రెడ్డి, వెల్లెం వెంకట్‌రెడ్డి, శిరసనగండ్ల ప్రదీప్, ఇరుమాది వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, చీనానాయక్, శంకర్‌నాయక్, లక్ష్మమవుత్యాల్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, నర్సిరెడ్డి, గుంటుక సైదిరెడ్డి, సంజీవరెడ్డి, గిరధర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీలతో ఇంటింటా ప్రచారం

*చిలుకూరు, నవంబర్ 23 ప్రభాతవార్త ;*



ఎన్నికల ప్రచారంలో భాగంగా చిలుకూరులో గురువారం కాంగ్రెస్ ఆరుగ్యారంటీలతో ప్రతి వాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం. ఈ సందర్భంగా సర్పంచ్ కొడారువెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంక్రాంతి విజయశేఖర్ మాట్లాడుతూ కోదాడ నియోజక వర్గంలో కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని ఇ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసితెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కొల గుస్వామి, కొండా నరేష్, తదితరులున్నారు.

## బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డిని గెలిపించండి

**...అభివృద్ధి చేస్తాడు**

**...చలమల సతీమణి రజిత ప్రచారం**

*చండూరు,23,నవంబర్,ప్రభాతవార్త:*



మునుగోడు బిజెపి పార్టీ అభ్యర్థి చల్లమల కృష్ణారెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని చండూరు మున్సిపాలిటీలో అన్ని వార్డులలో ఆయన సతీమణి చలమల రజిత బిజెపి నాయకులతో కలిసి గురువారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకుల వల్ల మునుగోడు వెనుకబాటుకు గురైందని అన్నారు. మునుగోడు ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో తన భర్త కృష్ణారెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. మునుగోడు అభివృద్ధి కొరకు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చలమల్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నిఖిల్‌రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శులు పందుల సత్యం గౌడ్, తడకమళ్ల శ్రీధర్,మాజి కోఆప్షన్ నెంబర్ షేక్ రషీద్, మాజి అధ్యక్షులు రావిరాల శీను, సీనియర్ నాయకులు బూతరాజు శ్రీహరి, బోడ ఆంజనేయులుగౌడ్, అనంత నరసింహగౌడ్, కర్నాటి శ్రీను, పల్లెగోని చంద్రమౌళి, కారంగు శంకర్, పగిల చంద్రశేఖర్, బూతరాజు స్వామేష్, ఇరిగి ఆంజనేయులు, సోమ శంకర్,చేనగాని శేఖర్, మన్యం ప్రవీణ్, పుల్కరం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస ఏకాదశి సందర్భంగా వ్రత పూజలు

*రాజాపేట ప్రభాతవార్త:*



కార్తీక మాసం విశేషమైన రోజు ఏకాదశి సందర్భంగా గురువారం పలువురు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించుకున్నారు. హైదరాబాద్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మంచాల రఘు పద్మ దంపతులు వ్రత పూజలు నిర్వహించుకోగా మంచాల వీరేశం, పద్మ, మంచాల భద్రయ్య, కవిత, రాకేష్, ప్రియ తదితరులు పూజలో పాల్గొన్నారు. వ్రత పూజల వల్ల కలిగే ఫలితాలను పూజారి వివరించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## తులసి చెట్టుకు ప్రత్యేక పూజలు

*రాజాపేట ప్రభాతవార్త:*


ఏకాదశి పర్వదినం, కార్తీక మాసం విశేషమైన రోజు కావడంతో గురువారం పలువురు తులసి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. దీపాలు వెలిగించి పూజలు చేశారు. కార్తీక మాసంలో తులసి చెట్టు వద్ద పూజలు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు.



# భాస్కర్‌రావును గెలిపించాలని.. దేవాలయంలో ప్రత్యేక పూజలు

అవంతీపురం(మిర్యాలగూడరూరల్) నవంబర్ 23 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు పొందిన సబ్బండ వర్గాల మద్దతు, సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు నేతృత్వం లో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయని రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో భాస్కర్‌రావును గెలిపించాలని అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్‌ల అధ్వర్యంలో శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి, మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు నేతృత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, బిఆర్ఎస్ మేనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాస్కర్‌రావు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకన్న, పద్మయ్య, చిమట పద్మమదార్‌యాదవ్, సోషల్‌మీడియా అర్గనైజర్ పొట్టిశెట్టి నాగయ్య, కుర్ర వెంకన్న, సోమయ్య, రవి, విజయ్, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం కోరేది కేసీఆర్ ఒక్కరే

### -మరింత అభివృద్ధికి బీఆర్ఎస్‌ను గెలిపించాలి

రాజాపేట ప్రభాతవార్త:

ఆలేరు మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేసి ప్రతి ఒక్కరూ తమ వంతు భాధ్యతగా ఓటును సద్వినియోగం చేయాలని, ప్రజా సంక్షేమం కోరేది కేసీఆర్ ఒక్కరేనని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం రాజాపేట మండలం బసంతాపురం, కాల్వపల్లి, నమిల, దూది వెంకటాపురం, లక్ష్మక్కపెల్లి, సోమవారం, బొందుగుల, పారుపల్లి, బూరుగుపల్లి, కురారం, జాల, కొత్తజాల, సింగారం గ్రామాలలో పర్యటించి ప్రజలనుదేశించి ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంగళహారతులతో డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. ప్రజలకు మరింత సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగబాలు, కల్లూరి రామచంద్రారెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సట్టు తిరుమలేశ, సందిల భాస్కర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, ఎర్రగోకుల జస్వంత్, జెల్ల బిక్షపతి గౌడ్, గుర్రం సిద్ధిరాములు, రేగు సిద్ధులు, రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, గుర్రం నర్సింలు, ఎర్రగోకుల రాజు, బిళ్ళకుదురు రాజు, చంద్రయ్య, సట్టు సిద్ధులు, గొల్లపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.



# పిచ్చికూతలు కూస్తే ఖబర్దార్ బీర్ల ఐలయ్య

### -బీఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు
### -బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

రాజాపేట ప్రభాతవార్త:

ఆలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేశరతుగా క్షమాపణాలు చెప్పాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు అన్నారు. గురువారం దూది వెంకటాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కులాల పేరు చెప్పి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని, కానీ ఆలేరు ప్రజలు క్షమించరని, అటు రాష్ట్రంలో ఇటు ఆలేరులో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మూడోసారి హ్యాట్రిక్ విజయం ఖాయం అయిందని, ఓడిపోతానని తెలిసి బీర్ల ఐలయ్య ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, 20 సంవత్సరాలు ప్రజా రాజకీయ జీవితంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ ఒక సామాజిక వర్గానికి చెందిన అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని, ఐలయ్య కూడా ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి వారు కూడా ఆత్మ పరిశీలన చేసుకొని ఆత్మగౌరవం అని మాట్లాడుతున్న బీర్ల ఐలయ్య గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసిన బూర నర్సయ్య గౌడ్ కాదని కోమటిరెడ్డి బ్రదర్స్ దగ్గర నీ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టలేదని విమర్శించారు. బహుజన సమాజ్ వర్గం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి కేసీఆర్ పక్షాన ఉన్నారని పేర్కొన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేఇ సునీత మహేందర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఒకపై బీఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, సర్పంచ్ వస్పరి ధనలక్ష్మి, సందీల భాస్కర్ గౌడ్, జెల్లా బిక్షపతి, కటుకం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో మర్కుకు శ్రీ యతివర భావానంద భారతి స్వామివారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాధ గురుదేవుల ఆశీస్సులతో శ్రీ అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీరత్నలు భాగంగా రఘునాధపురం భగవత్ సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో గురువారం కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రఘునాధపురం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరే రామ నామ సంకీర్తన చేశారు. భగవద్ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అద్భుతంగా హరే రామ నామ నగర సంకీర్తన నిర్వహించి ఘవన్నామం ప్రచారం గావించారు. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకటి బాబురావు, సామల భాస్కర్, బొద్దుల వెంకటేశం, బింగి శివరాజ్, కటకం సంతోష్, చేన్న బాల సిద్ధులు, కటకం శ్రీనివాస్, బెజగం ఆత్మలింగం, బిజ్జాల ఈశ్వర్, ఉప్పల రమేష్, చెట్లపల్లి శ్రీధర్, దుడుక బాలాజీ, బింగి అశోక్, రేగొండ వెంకటేశం, చిప్ప సుదర్శన్, గుజ్జ రామచంద్రం, మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు, బొమ్మ వెంకటేశం, బల్ల వివేక్, కొండ సురేష్, బొద్దు పాండరి, బల్ల నాగభూషణం, ఆడెపు శివ, చేన్న నరసింహులు, లోక శ్రీనివాస్, సామల గౌతమ కృష్ణ, సామల రమేష్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్ధి కొనసాగడానికి మరోసారి పట్టంకండి

### -బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి నల్లమోతు జయ

మిర్యాలగూడ,నవంబర్ 23 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కొనసాగడానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు మరోసారి పట్టంకట్టాలని అయన సతీమణి నల్లమోతు జయ ప్రజలను కోరారు. గురువారం పట్టణంలోని శాంతినగర్, హౌసింగ్‌బోర్డుకాలనీ ప్రాంతాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జరిగింది. అయా ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని కారు గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థించారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, మాజీ కౌన్సిలర్ మన్నెం లింగారెడ్డి, నాయకులు పగిడిమర్రి నాగేంద్రచారి, గంటా శ్రావణ్‌రెడ్డి, సక్రాంనాయక్, దుర్గాప్రసాద్, యడవెల్లి సాధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

### -మిర్యాలగూడలో భాస్కర్‌రావు గెలుపు ఖాయం

మాడ్గులపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యపడతుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తోపుచర్ల, ఇస్కబావిగూడెం గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెలే య్ నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకై స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ మెనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి విషయాన్ని గుర్తు చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు రావాలంటే మరొకసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇంటింటికి చేరవేసిన పేదల పక్షపాతి సిఎం కెసిఆర్ అని కొనియాడారు. రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని మరొకసారి టిఆర్ఎస్ పార్టీ అదికారంలోకి వచ్చిన వెంటనే తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇవ్వబోతున్నామని తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి రైతుబంధును దశల వారీగా రూ.16వేలకు పెంచి సైభాగ్య లక్ష్మిరేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళలకు రూ. 3వేలు ప్రతి నెల నేరుగా బ్యాంకు ఖాతాలోకి జమ చేస్తామని తెలిపారు. వికలాంగుల పెన్షన్ దశలవారీగా రూ.6వేలు పెంచుతారని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో పేదల బ్రతుకులు మారాలంటే మరొకసారి భాస్కర్‌రావును అత య్ధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, ఎంపిటిసి కత్తి కనకారెడ్డి, ఇస్కబావిగూడెం సర్పంచ్ నిమ మ్ల గోవిందమ్మ, మాజీసర్పంచ్‌లు వల్లపుదాసు యాకోబు, గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎరెడ్ల అంజిరెడ్డి, తంగెళ్ల సీతారాంరెడ్డి, నాయకులు వల్లెపు వీరయ్య, వేముల బక్కయ్య, వల్లపుదాసు వెంకన్న, చంద్రశేఖర్, బొప్పని శ్రీనివాస్, రాచూరి అంజయ్య, ప్రశాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

**- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి**

**- ఓయూ జెఏసి చైర్మన్ మందాల భాస్కర్,**

**శాతవాహన యూనివర్సిటి జెఏసి చైర్మన్,చెన్నమల్ల చైతన్య**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బిఆర్ఎస్‌వి రాష్ట్రప్రధాన కార్యదర్శి మంతెన మధు ఆధ్వర్యంలో ఓయూ జెఏసి చైర్మన్ మందాల భాస్కర్,శాతవాహన యూనివర్సిటి జెఏసి చైర్మన్,చెన్నమల్ల చైతన్య పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని బిఆర్ ఎస్‌పార్టీ కార్యాలయంలో జరిగినటువంటి విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్‌వీ రాష్ట్రప్రధాన కార్యదర్శి మంతెన మధు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్‌రెడ్డి 40 సంవత్సరాలు పరిపాలించి జగిత్యాలకు ఎం చేయలేదని అందరికి తెలుసు,కేవలం వారి కుటుంబ సభ్యులకు మాత్రమే పరిపాలన కొనసాగించుకున్నారని అలాగే బిజెపి పార్టీ అభ్యర్థి బోగ శ్రావణి గురించి మాట్లాడుతూ మీకు రాజకీయం కంటే సినిమా రంగంలో అవకాశాలు కల్పించుకొని సినిమా నటిగా నటించుకొమ్మని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాయంలో ఉద్యోగాలు వచ్చాయని అన్నారు.సిరిసిల్ల, సిద్దిపేట్,గజ్వేల్‌లాగా జగిత్యాల తయారు అవుతుందని దానికి కారణం డా.సంజయ్‌కుమార్ అని అన్నారు.ఓయూ జెఏసి చైర్మన్ మందల బాస్కర్ మాట్లాడుతూ సీమాంధ్ర పాలకుల వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతంను చూసినా ఉస్మానియా యూనివర్సిటి కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేంద్రీకృతంగా ఉద్యమం చేసే సమయంలో వందలాది కేసులు పెట్టిన,జైలు జీవితాలను గడిపిన,ఈనాడు రాష్ట్రాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ స్పూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం.ప్రస్తుతం వ్యవసాయ, విద్యా,వైద్య సాంకేతిక రంగాల్లో విప్ల వాత్మకమైనటువంటి మార్పులతోటి అజరా మరంగా రాష్ట్రం విరాజిల్లుతున్నాయని అన్నారు. శాతవాహన యూనివర్సిటి స్టూడెంట్ లీడర్ జెఏసి చైర్మన్,చెన్నమల చైతన్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జగిత్యాలను జిల్లాగా చేయడం,ఆధ్యాత్మిక క్షేత్రమైనటువంటి కొండగట్టుకు వంద కోట్లు కేటాయించడం,జిల్లాగా ప్రకటించడం, తదనంతరం అభివృద్ధి చెందడం మెడికల్ కళాశాల,నర్సింగ్ కళాశాలను మంజూరు చేయడం,ఇలా ఎన్నో కార్యక్రమాల తోటి జగిత్యాల అగ్రపథాన దూసుకుపోతుందని అన్నారు.ప్రతి ఒక్కరు బిఆర్ఎస్‌కు అండగా ఉండి మద్దతు తెలుపాలని డా.సంజయ్‌కుమార్‌ను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్రప్రధాన కార్యదర్శి మంతెన మధు,జగిత్యాల పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్,జెఏసి నాయకులు రాజశేఖర్,అశోక్,జగిత్యాల జిల్లా జెఏసి,బిఆర్ఎస్ నాయకులు దొంగరి ప్రణయ్ కుమార్,కొల్లూరి సంతోష్,కాయితి శివ,రాకం అమర్,పెండం సుమన్‌తేజ, శ్రీకాంత్,తమ్ముడి వెంకటసాయి, రాజనరేంధర్, కనుమల్ల నరేష్,కొల్లూరు రవి, పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగం సులభతరం చేయాలి

**-వంద శాతం ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలి : ఎస్టీయు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సి బ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యా లెట్ ద్వారా వినియో గించుకునే విధానం సులభతరం చేయా లని స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్టీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మచ్చ శంకర్,బైరం హరికిరణ్,జిల్లా ఎన్నికల అధికారిని కోరారు.పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.317జీవో ద్వారా ఈ జిల్లాకు వచ్చిన ఇతర జిల్లా,నియోజకవర్గాల చెందిన ఉద్యోగ ఉపాద్యాయులకు వేరు వేరు నియోజకవర్గాల్లో ఎలక్షన్ డ్యూటీ కేటాయించినందున వారు తమ ఓటు హక్కు వినియోగంలో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు.ఎక్కడైతే డ్యూటీ అలాట్ కాబడిన కేంద్రంలో,లేదా తమ స్వంత నియోజకవర్గంలో పోలింగ్ కంటే ముందే వినియోగించుకునేలా సత్వర చర్యలు చేపట్టాలని కోరారు.100 శాతం సిబ్బంది ఓటు హక్కు వినియోగించేలా అన్ని చర్యలు చేపట్టాలని కోరారు.

## తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది

**- ఎన్నారై బారాస వ్యవస్థాపకుడు అనిల్**

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర,టివి,థియేటర్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్,ఎన్నారై బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూర్మాచలం అనిల్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని బారాసాపార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్ర ఐటీ రంగంలో దూసుకుపోతుందని అన్నారు.ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి, నోచుకోలేదని విమర్శించారు.ప్రస్తుతం హైదరాబాద్ అభివృద్ధిని చూసి సినీ స్టార్ రజనీకాంత్‌తో పాటు సన్నీ డియోల్ అభినందించాలని అన్నారు.ఐటీరంగంలో ఎంతోమందికి ఉద్యోగాలు లభించాయని,తిరిగి బారాసా పార్టీకి మద్దతు తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై బిఆర్ఎస్‌యూకే శాఖ ప్రధాన కార్యదర్శి కడుదుల రత్నాకర్,బహ్రెయిన్ శాఖ అధ్యక్షులు రాధారపు సతీష్‌కుమార్,గొట్టెముక్కల సతీష్‌రెడ్డి,మధు యాదవ్,శానబోయిన రాజ్‌కుమార్‌ముదిరాజ్,సుభాష్,మ్యాక మారుతి,తేజ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి 50 మంది బీఆర్ఎస్‌లోకి చేరిక

ఏటూర్‌గాగారం, నవంబర్ 23, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన మాజి వార్డు మెంబర్ వావిలాల ఎర్ర ముత్తయ్య కాంగ్రెస్ పార్టీని వీడి గురు వారం బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సుమారు 50 మంది బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. వీరికి ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు (లక్ష్మణ్) వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. వలీ బాబా,ఖాజా పాషా, శివాలయం చైర్మన్ తాడూరి రఘు,సప్పిడి రాంనర్సయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, లాలు తదితరులు పాల్గొన్నారు.

## విషుశర్మ దంపతులకు ఘనంగా సన్మానం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఈనెల ప్రథ మారంబంలో పద్మనాయక కళ్యాణ మండపంలో,ప్రముఖ పౌరాణిక వేద పండితులు బ్రహ్మశ్రీ తిగుళ్ల విషుశర్మ ఇటీవలి కాలంలో ఎక్కడ జరగని విధంగా అంగరంగ వైభవంగా,నిర్విఘ్నంగా శత చండీ యాగం నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మిగణేశ మందిరం నిర్వాహకులు,సత్సంగ్ సభ్యులు,మాతలు,యాగంలో సేవలందించిన కార్యకర్తలు విషుశర్మ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈనాటి కార్యక్రమంలో కోటగిరి శ్రావణ్‌కుమార్,జిల్లా ప్రభాకర్,యాదగిరి మారుతిరావు,సామాజిక కార్యకర్త,తవుటు రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌పార్టీలో చేరిన డీజిల్ ఆటో యూనియన్ కార్యదర్శి


జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ డీజిల్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆరుముళ్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌పార్టీలో చేరగా జిల్లా పార్టీ కార్యాల యంలో కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్, ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ ఆరుముల్ల పవన్,పట్టణ పార్టీ కార్యదర్శి ప్రశాంతరావు, సీనియర్ నాయకులు నాచుపల్లి రెడ్డి,చంద పృత్వి,నిరంజన్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సత్యసాయి జయంతి శ్రీసత్యసాయి మందిరంలో సామూహిక సత్యసాయి,శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



భగవాన్ సత్య సాయి 98వ జయంతి సందర్భంగా గురువారం జగిత్యాల పట్టణంలోని సత్యసాయి మందిరంలో సామూహికంగా సత్యసాయి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలులో విశేష సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.సత్యసాయి జయంతి సందర్భంగా సత్యసాయి సభ్యులు భక్తులు ఉదయాత్ పురం నగర్ సంకీర్తన నిర్వహించారు.అలాగే ఉదయం టవర్ వద్ద అల్పాహార పంపిణీ,బీద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ,అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేంధర్,చిటుమల్ల లక్ష్మినారాయణ,కోటగిరి మహేంధర్,ఎర్ర సత్తయ్య,గుండ రాజశేఖర్,తాటిపర్తి దశరథరెడ్డి,తౌటు రామచంద్రం, చిటుమల్ల జయశ్రీ,బొడ్ల వసంత,బట్టు పద్మ,సామ రజిత,తాటిపర్తి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపనింగ్ జాయింట్ కన్వీనర్‌గా గజ్జెల స్వామి

పెగడపల్లి - ప్రభాతవార్త :



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి క్యాంపనింగ్ జాయింట్ కన్వీనర్‌గా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామిని నియమి స్తున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి క్యాంపనింగ్ వర్కింగ్ ప్రెజిడెంట్ మహేష్ గౌడ్ గురువారం ఉత్వర్యులు జారీ చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ నా నియమాకానికి సహకరిం చిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దొరల గడీల పాలన వద్దు..ఇందిరమ్మ రాజ్యం రావాలి

**- తెలంగాణ పాటను గడీలో తాకట్టు పెట్టిన రసమయి**

**- కాంగ్రెస్ విజయభేరి సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి**

తిమ్మాపూర్, ప్రభాతవార్త.





తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామం టోల్ ప్లాజా దగ్గర గురువారం నిర్వహించిన మానకొండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ విజయభేరి సభకు ఈయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రేవంత్‌రెడ్డి కి డీసీసీఅధ్యక్షుడు, మానకొండూర్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన నాయకురాలు సోనియగాంధీ అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో సిద్దిపేటలో ఉన్న కేసీఆర్ తర్వాత కరీంనగర్, మహబూబ్‌నగర్, తర్వాత గజ్వేల్‌కు చేరాడని,ఇప్పుడు గజ్వేల్ ప్రజలను కూడ మోసం చేసి కామారెడ్డికిపారిపోయాడని అన్నారు. తాను తన కుటుంబం కోసం ఆలోచించే కేసీఆర్ పదేళ్లలో తెలంగాణను అప్పుల పాలుజ శారన్నారు.బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను మభ్యపెడుతూ తన కుటుంబాన్ని బంగారు మయం చేసుకున్నాడని ఆరోపిం చారు.ఈ ఎన్నికల్లో రెండు చోట్ల గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న కేసీఆర్‌ను బొంద పెట్టాలని రేవంత్‌రెడ్డి అ న్నారు.కామారెడ్డి భూము లపై కన్నేసిన కేసీఆర్ ఇప్పుడు అక్కడి నుండి పోటీ చేస్తున్నారని అన్నా రు.అధిష్టానం ఆదేశాల మేరకు తాను కేసీఆర్ పై పోటీ చేస్తున్నట్లు తెలి పారు.ఆయన ఫాంహౌజ్ కట్టుకుండు ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదు, కేసీఆర్ నకిలి రూపాయి నోటు లాంటివాడు.నకిలి నోటు జేబులో ఉన్న దాని విలువ ఉండదన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌ను గద్దె దింపిఇందిరమ్మ రాజ్యం తెస్తామని అన్నారు.దొరల పాలన తరిమి కొట్టాలని పిలుపు ఇచ్చారు. పాటను రసమయి గడీలో బంధీ చేసిన రసమయి మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఉన్నది మూడు అడుగులు ..కానీ ఆరుఅడుగులు దునుకుతారని ఎద్దేవా చేశారు. రసమయి ఎమ్మెల్యే అయ్యాక ఈ ప్రాంత ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. తెలంగాణ పాటను రసమయి దొరల గడీల తాకట్టు పెట్టిం డని ఆరోపించారు.ఉద్యమకారుడని రెండుసార్లు గెలిపిస్తే రసమయి కేసీఆర్‌కు బానిసలా పని చేస్తున్నాడని,నియోజక వర్గ ప్రజల ఆత్మగౌర వాన్ని కేసీఆర్ కు తాకట్టు పెట్టడని ఆరోపించారు.

# మారుతున్న సమీకరణాలు, పుంజుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ

**- ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు వ్యక్తిగతంగా పెరుగుతున్న ఇమేజ్**

**- హ్యాట్రిక్ దిశగా అడుగులు, గెలుపు పక్కా అంటున్న ఒడితెల అభిమానులు**

చిగురుమామిడి, ప్రభాతవార్త





అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వివిధ పార్టీల నాయకుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. నువ్వా నేనా అంటూ ప్రచారంలో దూసుకుపోతున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒడితెల సతీష్ కుమార్ మరోసారి విజయం దిశగా అడుగులు వేస్తూ హ్యాట్రిక్ విజయం తప్పదని ఒడితెల అభిమానులు అంటున్నారు. ఇప్పటికే వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి వలస లు పెరుగడమే ఇందుకు నిదర్శనం. బీఆర్ఎస్ పార్టీ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. స్వంత పార్టీలో నుండి కూడా కొంత మంది నాయకులు ఇతర పార్టీలోకి వలసలు వెళ్ళడంలో గల కార ణాలు కనుక్కుంటూ అంత ర్మథనంలో పడిన బీఆర్ ఎస్ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ కార్యకర్తల్లో పట్టు సడల కుండా పార్టీ అధిష్ఠానం అన్ని నిర్ణయాలు వేగ వంతం చేస్తూ కార్యకర్తల్లో మనో బలాన్ని నింపు తుంది. పది సంవత్సరాల పరిపా లనలో అందించిన అభి వృద్ధి పనులతో బాటు 2023 ఎన్నికల మ్యా నిఫెస్టోలో పొందుపరిచిన హామీలను నెరవేర్చటానికి మరోసారి అధికారాన్ని ఎమ్మెల్యేగా అవకాశాన్ని ముఖ్యంగా ఒడితెల సతీష్‌కుమార్ వ్యక్తిగత ఇమేజీకి ఆకర్షితులై పార్టీ కండువా కప్పుకుంటున్నారు. సున్నితమైన వ్యక్తిత్వంగా పేరున్న సతీష్‌కుమార్ నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత మరోసారి విజయాన్ని తప్పక అందిస్తుందనే భరోసా పార్టీ శ్రేణుల్లో ఉన్నదని అంటున్నారు. హుస్నా బాద్ నియోజక వర్గ అభివృద్దే లక్ష్యంగా మూడవ సారి అవకా శాన్ని ఇవ్వాలంటూ గ్రామ గ్రామానా ప్రజలు తప్పకుండా ఇస్తారని బీ ఆర్ఎస్ పార్టీ శ్రే ణులు ఆశా భావాన్ని వ్యక్తం చేస్తున్నారు. చిగురుమామిడి మండలంలో బుధవారం రోజున నిర్వహించిన ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావ్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నాయకుల్లో, కార్యకర్తల్లో నయా జోష్ నింపింది. వివిధ గ్రామాల నుండి వందలాది మంది పార్టీ శ్రేణులు, అభిమానులు తరలి రావడం బీఆర్ఎస్ పార్టీలో నూతన ఉత్తేజాన్ని నింపింది.

## బిఆర్ఎస్‌లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేరిక

మల్హర్‌రావు, నవంబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయిని రాజయ్య, తెలంగాణ ఉద్యమకారుడు, వార్డు సభ్యుడు దేవేందర్‌తో పాటు 20మంది ముఖ్య కార్యకర్తలు ఎస్టీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ సవేందర్ ఆధ్వర్యంలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీమంత్రి, ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దం క్రాంతి కుమార్, కందుగుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన పాస్టర్లు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని దుర్గానగర్‌లో గురువారం 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గ క్రైస్తవ పాస్టర్లతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత సమస్యలపై గత 25 సంవత్సరాలుగా నిరంతరం పోరాటం చేస్తున్నానని అన్నారు. ఒకప్పుడు మన ప్రాంతానికి ఉద్యోగాలు చేసుకోవడానికి వచ్చే వారు కానీ ఇప్పుడు ఇతర ప్రాంతాలకు వలస పోయే పరిస్థితి స్థానిక ఎమ్మెల్యే తీసుకు వచ్చాడని ఆరోపించారు. దోపిడీ పాలన చేస్తున్నాడని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశా అని గొప్పలు చెప్పడమే తప్పా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది శూన్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో నూతన నియామకాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీలో నూతన నియామకాలు చేపడుతూ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. గోదావరిఖని లక్ష్మీనగర్‌కు చెందిన వంగ లక్ష్మీపతి గౌడ్‌ను పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. అదేవిధంగా స్థానిక తిలక్‌నగర్‌కు చెందిన ఠాకూరి పవన్ కుమార్‌ను పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఆయన నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. రామగుండంలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

మహముత్తారం, నవంబర్ 23, ప్రభాతవార్త

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపు కోవాలని కాటారం డిఎస్పీ గద్దం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో కాటారం డిఎస్పీ గద్దం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. ఈసంద ర్భంగా డిఎస్పీ గద్దం రామ్మోహన్ రెడ్డి, సిఐ పొన్నమనేని రంజిత్ రావు మాట్లాడారు. రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మావోయిస్ట్‌లకు ఎవరూ సహకరించకూడదని తెలిపారు. సంఘ విద్రోహులపై, వివిదాలకు పాల్పడే వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఎవరూ కూడా అనవసరపు అల్లర్లకు పాల్పడవద్దని, అట్టి కేసులు ప్రత్యేకంగా ఉంటాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఎన్నికల ను ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునే విధంగా సహకరి ంచాలని అన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కాటారం, మహదేవపూర్ ఎస్ఐలు మ్యాక అభినవ్, రాజ్‌కుమార్, ప్రొబేషనరీ ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న వృద్దులు

ఇనుగుర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లోని 80సంవత్సరాలు పైబడిన 44మంది వికలాంగులు, 23మంది వృద్దులు మొత్తం 67మంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహశీల్దార్ తోట సూర్య నారాయణ తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల వివిధ గ్రామ పంచాయతీల కార్య దర్శులు బిఎల్ఓలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాదరి కిషోర్‌ను గెలిపించాలని ప్రచారం



జాజిరెడ్డిగూడెం 23 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల సోమిరెడ్డి, సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పున్న హరిప్రసాద్, నాయకులు కోటమర్తి మల్లయ్య, బోయపల్లి వీరసోములు, బొబ్బలి లింగమల్లు, మాదగాని యాదయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం



జాజిరెడ్డిగూడెం 23 ప్రభాతవార్త

తుంగతుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపిపి మన్నే రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ కోరారు. గురువారం ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కుంచమర్తిలో ఎంపిపి మన్నే రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, అర్వపల్లిలో జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, తిమ్మాపురంలో వైసిపి మారిపెద్ది భవాని శ్రీనివాస్‌గౌడ్, కొమ్మాలలో పిఏసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, జాజిరెడ్డిగూడెంలో జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, కాసర్లపాడులో బొడ్డు రామలింగయ్య, లోయపల్లిలో వల్లపు గంగయ్య, బిఆర్ఎస్ విస్తృత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



కొండమల్లేపల్లి 23 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో జరిగిన మంత్రి కెటిఆర్ రోడ్ షోకు వెళ్లి వస్తున్న బైక్‌ను కొండమల్లేపల్లి పట్టణంలో సాగర్ రోడ్డులోని మార్కెట్ యార్డుకి ఎదురుగా మరో బైక్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఎదురుగా వచ్చే బైక్‌పై వరి కోత మిషన్ బ్లేడ్ ఉండడంతో మెడకు తగిలి తీవ్ర గాయమై రక్తస్రావం కావడంతో హుటాహుటిన దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. గాయాలైన యువకుడిది పిఏపల్లి మండలం మాదాపురం తండాకు చెందిన రమావత్ హనుమంతు లక్ష్మిల చిన్న కుమారుడైన రమావత్ రాంబాబు అని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా మాకు ఏలాంటి సమాచారం లేదని ఫిర్యాదు ఎవరు చేయలేదని తెలిపారు.

## నేటి నుంచి సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు నిలిపివేత

శాలిగౌరారం 23 ప్రభాతవార్త

వర్షం ప్రభావం వలన శాలిగౌరారం మండలం మాదారంలోని టిఆర్ఆర్ కాటన్ మిల్ సిసిఐ కేంద్రంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇస్లావత్ చీనా నాయక్ తెలిపారు. తిరిగి కొనుగోళ్లను ఈ నెల 27న ప్రారంభిస్తామన్నారు.

## రాష్ట్రంలో, కేంద్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉంటే అభివృద్ధి



తిరుమలగిరి 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో, కేంద్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉండడం మూలంగా ప్రాంతాలు, దేశాలు, రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని గోవా రాష్ట్రానికి చెందిన దక్షిణకోవా బిజెపి శాసన సభ్యులు ఉల్లాస్ అన్నారు. తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్య గెలుపు కోసం గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో ఒకే ప్రాంతం ఒకే పార్టీ అధికారంలో ఉండడం మూలంగా అనేక రకాలుగా అభివృద్ధి చెందుతాయని ఈ ప్రాంతంలో బిజెపి గెలవడానికి మీరందరు సహకరించాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో జరిగిన అభివృద్ధి మాత్రమే ఉందని అన్నారు. అందుకు ఉదాహరణ జాతీయ రహదారుల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిర్రబోయిన హనుమంతు, దీనదయాళ్, కొండ సోమయ్య, ఈదునూరి యాకవరెడ్డి, ఈదునూరి జ్యోతి, ఈదునూరి సుభాష్‌రెడ్డి, కృష్ణరావు, సంకేపల్లి రాంరెడ్డి, మూల వెంకట్‌రెడ్డి, పిరెడ్డి సోమిరెడ్డి, చిలుక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గాదరి కిషోర్‌కుమార్‌కు మద్దతుగా కో ఆప్షన్ మెంబర్ ప్రచారం



తిరుమలగిరి 23 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో గాదరి కిషోర్‌కుమార్ గెలుపు కోసం మున్సిపాల్టీ కో ఆప్షన్ మెంబర్ బత్తుల శ్రీధర్‌రావు 4వ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గురువారం నాడు ఆయన బిఆర్ఎస్ కార్యకర్తలతో కిషోర్‌కుమార్ చేసిన అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి అయితే ప్రజలకు లాభాల గురించి వివరించారు. ఎమ్మెల్యేగా గెలిచి తుంగతుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలంటే గాదరి కిషోర్‌కుమార్ ఎమ్మెల్యేగా మరోసారి గెలవలన్నారు. గతంలో ఈ నియోజకవర్గంలో కక్షలు కారుణ్యాలతో ఉండేవని నేడు శాంతియుతంగా పచ్చని పంట పొలాలతో ఉందని తెలిపారు. మరింత అభివృద్ధి చెందాలంటే గాదరి కిషోర్‌కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట తుమ్మ రాజు, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, వెంకన్న ఉన్నారు.

## తుంగతుర్తి అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

నాగారం 23 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌తోనే సాధ్యమవుతుందని డి.కొత్తపల్లి గ్రామ సర్పంచ్ యనాల నరసింహరెడ్డి అన్నారు. గురువారం డి.కొత్తపల్లి గ్రామంలో శాసనసభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30వ తేదిన జరిగే శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు లింగయ్య, నాయకులు సంపేట అశోక్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీస్వయంభు సన్నిధిన ఘనంగా ఓం నమః శివాయ ఏకానామ ఉత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 23 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం కార్తీక మాసోత్సవాల కార్యక్రమాలలోభాగంగా కార్తీక ప్రబోధిని ఏకాదశి సందర్భంగా ఓంనమః శివాయ 24గంటల ఏకానామ ఉత్సవం అత్యంత ఘనంగా కన్నులపండువగా భక్తి శ్రద్ధలతో కొనసాగుతుంది. మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిల్వాఅర్చనలు, హారతులు, ఆకాశదీపోత్సవం, కార్తీక దీపోత్సవం, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు వైభవంగా జ రిగాయి.ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,సర పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి,సోమిరెడ్డి సైదిరెడ్డి,జనిగె వెంకటేశ్వర్లు, వేడిపాల శంభిరెడ్డి, బోగాల కోటిరెడ్డి, వాంకుడోతు శంకర్, బీసంసైదులు, కోడె వెంకటేశ్వర్లు, కమతం రామతులశమ్మ,సాముల కనకలక్ష్మి, నరాలశెట్టి పుల్లేశ్వరమ్మతోపాటుపెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీసత్యనారాయణస్వామి కళ్యాణ మహోత్సవం వ్రతాలు



నేరేడుచర్లటౌన్ నవంబర్ 23 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ మల్లేశ్వరస్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా గురువారం శ్రీరమాసహిత శ్రీసత్యనారాయణస్వామి దివ్య కళ్యాణ మహోత్సవం, సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు. ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రాలతో సంప్రదాయసిద్ధంగా శ్రీరమాసహిత శ్రీసత్యనారాయణ స్వామి దివ్యకళ్యాణ మహోత్సవంను నిర్వహించి అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవం, వ్రతాల ప్రాముఖ్యతను గురించి భక్తులకు వివరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కిషోర్,ముక్కపాటి వెంకటేశ్వరరావు, ముక్కపాటి శ్రీనివాస్,సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజాపంథా నాయకుల ముందస్తు అరెస్ట్



నేరేడుచర్లటౌన్ నవంబర్ 23 ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజూర్‌నగర్‌లో గురువారం మంత్రి కెటిఆర్ రోడ్ షో సందర్భంగా నేరేడుచర్లలో పోలీసులు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో సయ్యద్ హుస్సేన్,వాస కరుణాకర్,పాక గోపి తదితరులు ఉన్నారు.

# నా ఒక్కగానొక్క కొడుకును 30 వరకు మీ చేతిలో పెడుతున్న..

**- మూడోవ తేది నుండి నియోజకవర్గ భారాన్ని ప్రణవ్ చేతిలో పెడుతా.. ప్రణవ్ తల్లి పద్మశ్రీ**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



నాకు ఉన్న ఒక్కగానొక్క కోడుకును క్రమశిక్షణతో చదివించాను.. అమెరికాకు వెళ్లి ఏంఎస్ చేసాడు. హైద్రాబాద్‌కు తిరిగివచ్చాడు. అమెరికాలో కన్న, హైద్రాబాద్‌లో కన్న సింగాపూర్, హుజురాబాద్‌లోనే ప్రజల్లో మనవత విలువలు.. సొదరభావం అన్ని కలగలి స ఉన్నాయని, హుజురాబాద్‌లోనే ఉండాలని పిస్తుందని మా కుటుంబంలో మా అందరికి నచ్చజెప్పి మీ అందరికి సేవ చేయడానికి నా కొడుకు వచ్చాడు. నాకు గర్వంగా ఉంది. నా బిడ్డకు రాజకీయాలు అంతగా తెలియవు.. కుట్రలు, కుతంత్రాలు అంతకన్న తెలియవు.. నా కొడుకును మీ సేవకు అప్పగిస్తున్న మీరు చంపుకుంటారో.. సాదుకుంటారో.. మీకే వదిలేస్తున్న.. అంటూ జమ్మికుంట విజయభేరి సభకు ఆశేశంగా తరలివచ్చిన ప్రజలతో ఒడితల ప్రణవ్‌బాబు తల్లి పద్మశ్రీ విజ్ఞప్తి చేయడం అందరిని ఆకట్టుకున్నది. సింగాపూర్ రాజేశ్వ ర్‌రావు మనమడిగా.. ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించాడు. మా కుటుంబం 60 సంవత్సరాలుగా ఉన్న మచ్చలేని కుటుంబం మాది నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే మాకు ముఖ్యం. నిన్నటి వరకు గ్రామాలలో ఇంటింటికి మాత్రమే ప్రచారం చేసా... జీవితంలో మొట్ట మొదటిసారిగా ఇంత పెద్ద సభలో మీ అందరి ముందు మాట్లాడడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నియోజకవర్గ ఓటర్లందరు ఒక్కసారి మీ బిడ్డగా ఓటు వేసి ఆశీర్వదిచండి.. నా బిడ్డను నియోజకవర్గ ప్రజల సేవకే.. వదిలిపెడుతానని ఆ తల్లి ఓటర్లను వేడుకుంది. హుజురాబాద్‌లో మార్పు రావాలి.. ఇంత కాలం ఇక్కడ నాయకులు, వారి కుటుంబాలే బాగుపడ్డాయి. డిసెంబర్ 3వ తేది నుండి ఇక్కడ ప్రజలు గెలవాలి.. మీ అందరి కుటుంబాలు బాగుపడాలని ప్రణవ్‌బాబు తల్లి పద్మశ్రీ ఓటర్లను విజ్ఞప్తి చేసారు. పద్మశ్రీ తన కొడుకును గెలిపించమని ప్రాధేయపడ్డ తీరు మహిళ ఓటర్లను ఎంతగానో ఆకర్షిచింది.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు మద్ధతుగా పలు గ్రామాల్లో ముమ్మర ప్రచారం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులు, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత, గ్రామ సర్పంచ్ నీలకుమార్ ల నేతృత్వంలో మండలంలోని దేశాయిపల్లిలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కాగా మామిడాలపల్లి, హిమ్మత్ నగర్, ఎలబాక తదితర గ్రామాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా గురువారం ఇంటింటా ముమ్మర ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి, ఎంపిటిసి మూల రజిత పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ లు సత్యనారాయణ రెడ్డి, నల్ల తిరుపతి రెడ్డితో పాటు ఆయా గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్య తెలంగాణ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తుంది

**- ఆచార్య కొదండరాం**

జమ్మికుంట, ప్రభాత వార్త:

నిరుద్యోగ సమస్య తెలంగాణ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తుందని ఆచార్య కొదండరాం అన్నారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వినాయక గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలన నిరుద్యోగ, సంక్షోభం అనే అంశంపై ప్రొఫెసర్ ఆచార్య కొదండరాం మాట్లాడుతూ యువతకు ఉద్యోగం అనేది సామాజిక మార్పుకు చోదక శక్తి లాంటిదని అన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు స్థానికులకే దక్కాలని, ఉద్యోగ కల్పనను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, నేడు తెలంగాణలో ఉద్యోగాలు రాక నిరుద్యోగులు, విద్యార్థులు తల్లిదండ్రుల కూలీ జీతాల మీద బ్రతుకు దెరువు ఉంటుందన్నారు. తల్లిదండ్రులు డబ్బులు పంపక పోతే ఉద్యోగాలు రాక వారి బాధలు చెప్పుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి యువత ఈ ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేసి కేసీఆర్ ను గద్దె దించాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉద్యోగ కల్పనతో పాటు నిరుద్యోగ భృతి ఇస్తామని సృష్టమైన హామీ ఇవ్వడంతో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి మద్ధతు ఇస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి అరికెళ్ళ స్రవంతి, జిల్లా అధ్యక్షులు ముక్కెర రాజు, అడ్వకేట్ కొత్తూరు రమేష్, అడ్వకేట్ శ్రీనివాస్ లతో పాటు అభిమానులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## మడిపల్లిలో కౌశిక్ రెడ్డికి మద్ధతుగా భారీ బైక్ ర్యాలీ..

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామం, శాంతినగర్ కాలనీలో గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా ఇంటింటికి తిరుగుతూ పాడి కౌశిక్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండి కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు బండి నాగరాజు, బెంబూరి సురేష్, గంగారపు ప్రదీప్, వద్లూరి అనిల్, ఎండి రహమాన్, ఎండి. ఫారూక్, పంజాల ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవిమాత ఆలయంలో ఘనంగా ఏకాదశి వ్రతం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో గురువారం సాయంత్రం గురువారం ఏకాదశి వ్రత కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. సుమారు 100కుపైగా మహిళా భక్తులు ఏకాదశి వ్రత పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒక్కొక్కరికి ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసిన వేదికపై నవగ్రహాలు స్థాపన చేసి కలశ, గణపతిపూజ అనంతరం వ్రత కథను వినిపించారు. ఆలయప్రధాన అర్చకులు సిరిసిల్ల భాస్కర్ శర్మతో పాటు సిరిసిల్ల, రామశర్మ, శ్రీధర్, రమణ తదితరులు వైదిక క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనం చేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయం, ఉద్యాపన కార్యక్రమం, అన్న ప్రసాద వితరణ జరుగునని నిర్వాహకులు తెలిపారు.

## కౌశిక్ రెడ్డికి మద్ధతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6,7,8వ వార్డు మారుతి నగర్ కాలనీలో, 20వ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి మద్ధతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్, 7వ వార్డు కౌన్సిలర్ పొనగంటి సారంగం, 20వ వార్డు కౌన్సిలర్ దేశిని రాధా సదానందం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక కుంకుమ పూజలు

*పరకాల, నవంబర్ 23, ప్రభాతవార్త*

పరకాల పట్టణంలోని సుప్రసిద్ద శైవ క్షేత్రంగా విరా జిల్లు తున్న శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్స వాలను పురష్క రించుకొని ఆలయ చైర్మన్ గందె వెంక టేశ్వర్లు ఆధ్వర్యంలో ఏకాదశి సందర్భంగా ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ ఉత్స వ అనుజ్ఞ విగ్నేశ్వర పూజ స్వామివారి దర్శనం అనంతరం భక్తులకి తీర్థ ప్రసాద వితరణలో ఆలయంలో కార్తీకమాస మహా అన్నదాన కార్యక్రమాన్ని నూక కావ్య విజయ్ దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు కోమ్మలపల్లి నాగభూషణ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పృథ్వీరాజ్



చిగురుమామిడి, ప్రభాతవార్త

జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీరాముల రమేష్‌ల ఆదేశాల మేరకు సామాజజిక ఉద్యమకారులు చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన విలాసాగరం పృథ్వీరాజ్‌ను మానవ హక్కుల కమిటీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిటీ ఎస్‌హెచ్ఆర్‌సీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాసం సుధాకర్ ప్రకటించారు. వీరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ విది విధానాలను జిల్లా వ్యాప్తంగా తీసుకెళ్ళాలని జిల్లా అధ్యక్షులు మాసం సుధాకర్ సూచించారు. తనపై నమ్మకం ఉంచి, పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు పృథ్వీరాజ్ కృతజ్ఞతలు తెలిపాడు.

# గొల్ల కురుమల ఆర్థిక పరిపుష్టికి కెసిఆర్ కృషి

### ...గుండబోయిన ఆయోధ్యయాదవ్

**చండూరు,23నవంబర్,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో గొల్ల కురుమల ఆర్థికంగా , రాజకీయంగా ఎదగడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతగానో తోడ్పాటునందించారని అఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర నాయకులు గుండబోయిన ఆయోధ్య యాదవ్ అన్నారు.గురువారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో యాదవులు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చారని , దానిలో భాగంగా మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించు కున్నామన్నారు. అందుకు ముఖ్యమంత్రి యాదవ సోదరులకు ఆర్థిక పరిపుష్టి కోసం గొర్రెల పంపిణి చేపట్టారని తెలిపారు. టిడిపి , కాంగ్రెస్ పాలకులు యాదవులను పట్టించుకోలేదని,కెసిఆర్ మాత్రం యాదవులకు కోకా పేటలో 5ఎకరాల స్థలం ఇచ్చి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పటికి రెండు విడతలుగా 7674మంది లబి ్ధదారులకు గొర్రెల పంపిణి పూర్తి చేశారని , రాజకీయంగా కూడా తెలంగాణలో 5ఎమ్మెల్యే, 1రాజ్యసభ, 2ఎమ్మెల్సీలు ఇచ్చి యాదవ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించారన్నారు ఉప ఎన్నికలమాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా కూసుకుంట్ల విజయానికి యాదవులమంతా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ముడిగ ఎరన్న యాదవ్, నల్ల లింగయ్య, ఉడత శంకర్‌యాదవ్, మేకల వెంకటేశ్‌యాదవ్, చొప్పరి వెంకన్న, పెందోట వెంకటయ్య, ఆవుల శంకర్,వెంకన్న ,తదితరులు పాల్గొఆన్నరు.

# పొత్తు ధర్మాన్ని కాపాడాలి..

### – రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలి

### – సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, కుంభం శ్రీనివాసరెడ్డి

**మునుగోడు నవంబర్ 23 ప్రభాతవార్త**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పెట్టుకున ్న పొత్తు ధర్మాన్ని ప్రతి కార్యకర్త కాపాడాలని మునుగోడు సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్ ్లకంటి సత్యం సిపిఐ కార్యకర్తలకు సూచించారు.గురువారం మండలంలోని కొరటికల్ గ్రామంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా 27పార్టీలతో దేశంలో ఇండియా కూటమి ఏర ్పడిందన్నారు. ఉప ఎన్నికల్లో బిజెపిని అంతమొందించడానికి బిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నామని కానీ ఇప్పుడురాష్ట్రంలో బిజెపి,బిఆర్ఎస్ రెండు పార్టీలు ఏకమయ్యాయని దేశంలో బిజెపిని,రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను ఓడగొట్టేందుకు కాంగ్రెస్ పార్ ్టతో పొత్తు పెట్టుకున్నామని తెలిపారు.కాంగ్రెస్ కార్యకర్తలు, సిపిఐ కార్యకర్తలు అందరు కలిసికట్టుగా పనిచేసి రాజగోపాల ్‌రెడ్డిని అత్యధిక మెజారీ ్టతో గెలిపించేందుకు ప్రతిఒక్కరుకష్టపడాలని పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.రాజగోపాల్‌రెడి ్డ ఎమ్మెల్యేగా గెలిస్తే మం త్రి అయి ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం,సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,సహాయ కార్యదర్శి మందుల పాండు,గ్రామ కార్యదర్శి మునుగోటి దయాకర్,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి,సిపిఐ కార్యకర్తలు మిర్యాల యాదయ్య, కృపాటి లింగయ్య,రొమ్ముల యాదయ్య,అన్నం వెంకన్న,మందుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల కులగణనపై రాహుల్ గాంధీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

### – జాజుల



**మునుగోడు నవంబర్ 23 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో 60శాతానికిపైగా ఉన్న బిసిల కులగణనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు.గురువారం మునుగోడు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో బిసిల కులగణనపై ప్రకటన చేయడం హర్షణీయమన్నారు.బిసిలు ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలలో అభివృద్ధి సాధించాలంటే కులగణన మేలు జరుగుతుందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు జనాభా ప్రకారం సీట్లు దక్కుతాయన్నారు. అంతేగాకుండా భవిష్యత్‌లో చట్ట సభలలో బిసిలకు సరైన ప్రాతినిధ్యం కలుగుతుందని జాజుల అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్కడపు ముత్యాలు,నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్యయాదవ్, బడేసాబ్, గుంటోజు వెంకటాచారి, బొల్లేపల్లి లక్ష్మణ్‌గౌడ్, బూడిద మల్లికారు ్జన్, పానుగంటి విజయ్,ఈదులకంటి కైలాష్, జాజుల భాస్కర్, వీరమళ్ల కారీ ్తక్,వరికుప్పల మధు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకోసం ముమ్మరంగా ప్రచారం

**చండూరు,23నవంబర్,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలోని 10 వార్డులలో మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో వార్డు కౌన్సిలర్లు, , అధ్యక్షులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో ముందుకు దూసుకుపోతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని అంతా ముమ్మరంగా వార్డులలో టిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ వార్డులలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భూతరాజు దశరథ, 10వార్డుల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న, రెండోవార్డు కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్,మూడో వార్డు ఇన్చార్జ కోడి సుష్మ వెంకన్న,నాలుగోవారునడ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్,ఐదోవార్డు ఇన్చార్జ్ వెంకన్న, ఆరోవార్డు కౌన్సిలర్ కొండ్రెడ్డి యాదయ్య, ఏడోవార్డు కౌన్సిలర్ చిలుకూరి రాధా శ్రీనివాస్, ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ తోకల వెంకన్న, తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ గుంటి వెంకటేశం, 10వ వార్డు కౌన్సిలర్ తోకల చంద్రకళ వెంకన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మునుగోడు వార్త

# భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మర్రిగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త**



మండల పరిధిలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన చెల్లం వల్లమ్మ బుధవారం రాత్రి మృతి చెందారు. ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ ద్వారా విషయాన్ని తెలుసుకున్న మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భాదిత కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని దహన సంస్కారాల నిమిత్తం అ ందజేశారు. కష్టకాలంలో ఉన్నటువంటి కార్యకర్తలను ఆదుకోవడంలో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ముందుంటారని గ్రామసు ్తలు పేర్కొంటూ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి రజాక్, ఎంజాల యాదగిరి, కొట్టం కొండయ్య, వెంకటాచారి, చెల్లం నరసింహ, జిల్లా శివ, చెల్లం పవన్, చెల్లం శివ, జిల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మగూడ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొయ్య ఆరోగ్యయ్య కాంగ్రెస్‌లో చేరిక

**మర్రిగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త**



మండలంలోని కమ్మగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొయ్య ఆరోగ్యయ్య గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మునుగోడు నియోజకవర్గం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ శాలువాను కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆరోగ్యయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో గత కొంత కాలంగా తాను అవమానాలకు గురవుతూ తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మండల స్థాయి నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నందున తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మార్నేని నిర్మల లూర్ధయ్య, గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రచారం

**మర్రిగూడ, నవంబర్ 23 ప్రభాతవార్త**

మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నేడు మర్రిగూడ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. గతంలో సగానికి పైగా మండలంలోని గ్రామాల్లో పర్యటించగా మిగిలిన గ్రామాలలో ఆయన పర్యటించనున్నారు. మద్యాహ్నం 3 గంటల సమయంలో తిరుగండ్లపల్లి గ్రామంలో పర్యటించేందుకు విచ్చేస్తున్నట్లు గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కొల్కులపల్లి శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# ధర్మయుద్ధానికై ఎన్నికల బరిలో నిలిచాం

**బిజెపికి పూర్తి మద్దతు**
**బిసిలకు సముచిత ప్రాధాన్యత**
**రాజ్యాధికార సాధనే లక్ష్యం**
**సూర్యాపేట రోడ్‌షోలో పవన్ కళ్యాణ్**

ప్రభాతవార్త, సూర్యాపేట : ధర్మయుద్ధం చేసేందుకే ఎన్నికల బరిలో నిలిచామని, బిజెపితో కలిసి పనిచేస్తూ అభ్యర్థుల గెలుపుకు ప్రచారం నిర్వహిస్తున్నట్లు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. సూర్యాపేట పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువార ం రోడ్‌షో నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన జనాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భారతీయ జనతా పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. బిసిల సంక్షేమానికై పనిచేస్తున్న బిజెపి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నీళ్లు, నిధులు, నియామకాల సాధనకు జనసేన పాటుపడుతుందన్నారు. రాష్ట్రంలోని 100 స్థానాల్లో బిజెపి, జనసేన కలిసి పోటీ చేస్తుండగా 8 స్థానాల్లో జనసేన పోటీ చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జనసేన పార్టీ స్థాపించడానికి గల కారణాన్ని పవన్‌కళ్యాణ్ గుర్తు చేశారు. నల్లగొండ జిల్లాలో తమ్ముడు సినిమా విజయవంతానికి వచ్చినప్పుడు ఫ్లోరోసిస్ భాదితులను చూడగానే తన మనస్సు కలచివేసిందన్నారు. జిల్లాలో ఫ్లోరోసిస్ గ్రామాల్లో పర్యటించి ఎ ా ట ం ్ ప్లాంట్స్ పెట్టేందుకు ముందుకు రాగా రాజకీయ శక్తులు అడ్డుకున్నాయన్నారు.



రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బిసిలు రాజ్యాధికారం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గద్దర్ చెప్పిన మాటలు తనపై ఎంతో ప్రభావం చూపాయన్నారు. ఆయన అనారోగ్యంతో ఉన్నప్పుడు కలవగా తెలంగాణ గాయపడిందని, యువత, మహిళలకు భద్రత కరువైందని తనలాంటి వ్యక్తి రాజకీయాల్లోకి రావాలని సూచించగా రాజకీయ ప్రస్థావన ప్రారంభించినట్లు తెలిపారు. ఎరువు మార్పు, విప్లవానికి చిహ్నామని, కాషాయం సనాతన ధర్మానికి గుర్తు అన్నారు. రెండింటిని కలిపి కుల మతాలకతీతంగా పరిపాలన సాగిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా జనసేన మద్దతు ఇస్తుందన్నారు. తెలంగాణలో యువతకు, మహిళలకు భద్రత లేదని, డబుల్ ఇంజిన్ సర్కార్ దిశగా జనసేన కృషి చేస్తుందనా ్నరు. దశాబ్ద కాలంగా ఎనో ్న ఒడిదుడుకులను ఎదుర్కొని జనసేన నిలబడిందని తనకు తోచిన మేరకు ప్రజాసేవ చేసేందుకు నిర్ణయించుకుని జనసేన పార్టీని స్థాపించి రాజకీయ ఆరంగ్రేటం చేశానన్నారు. సూర్యాపేట జిల్లాలోని బిజెపి, జనసేన అభ్యర్థులందరినీ గెలిపించాలని కోరారు. జై తెలంగాణ జై భారత్ నినాదంతో పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని ప్రారంభించారు. సూర్యాపేటకు చేరుకోగానే ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన అభ్యర్థులు సంకినేని వెంకటేశ్వరరావు, మేకల సతీష్‌రెడ్డి, కడియం రామచంద్రయ్య, శ్రీలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుజుర్‌నగర్ గడ్డపై గులాబి జెండా ఎగరాలి : కెటిఆర్



**మొదటి పేజీ తరువాయి**

నాలు గు సంవత్సరాల కాలం పనిచేసిన ఎమ్మెల్యే శానంపూడి రెండు సంవత్సరాలు కరోనా సమయాన్ని కాటేసిందని, కేవలం రెండు సంవత్సరాల కాలంలో 4వేల కోట్ల అభివృద్ధి పనులు చేశారని వాటిలో కొన్ని పూర్తికాగా మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలోనే ఇంత అభివృద్ధి చేసిన శానంపూడి సైదిరెడ్డిని పూర్తిస్థాయి కాలంలో ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఎంత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. రెండు సార్లు ఎమ్మెల్యే గెలిచి ఒకసారి మంత్రిగా పనిచేసిన ఉత్తమ్ పది సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని కేవలం రెండు సంవత్సరాలలో చేశారని తెలిపారు. ఉత్తమ్ గతమని...భవిష్యత్ కావాలంటే సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. గడ్డం పెంచినంత మాత్రాన గబ్బర్‌సింగ్‌లు అవుతారా అని ఆయన ఎద్దేవా చేశారు. సైదిరెడ్డి యువకుడని ప్రతి విషయంలో దూసుకెళ్తున్న వ్యక్తి అని అలాంటి వ్యక్తి సైదిరెడ్డికావాలా....అవుట్ డేటేడ్ వ్యక్తి అయిన ఉత్తమ్ కావాలో ఆలోచించాలని కోరారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఒక కుటంబానికి ఒకే టికెట్ అని తీర్మానించిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడ మాత్రం కుటుంబానికి రెండు మూడు టికెట్లు ఇచ్చి వారు పెట్టుకున్న నిబంధనలనే కాలరాసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకే చెందుతుందన్నారు. గతం లో కరెంటు కోసం పడ్డ కష్టాలు మళ్లి కావాలా, కాంగ్రెస్ వస్తే ఎరువులకోసం, విత్తనాల కోసం లైన్‌లో నిలబడాలి, గతంలో కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌పార్మర్లు, ఆనాడు అర్ధరాత్రి వచ్చే మూడు గంటల కరె ంట్‌కోసం ముప్పతిప్పలు పెట్టింది మూడురంగుల కాంగ్రెస్, హుజుర్‌నగర్‌లో గతంలో కరెంట్ ఎలా ఉండేది, ఇ ప్పుడు కరెంట్ ఎలా ఉంటుందో ప్రజలు గుర్తుకుతెచ్చుకోవాలని కోరారు. పట్టణాలను మున్సిపాలిటీలుగా, తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. కరెంటు కావాలో కాంగ్రెస్ కావా లో ప్రజలు తేల్చుకోవాలన్నారు. ఆరు గ్యారెంటలని కాంగ్రెస్‌పార్టీ బిల్డప్ ఇస్తుందని, సొంతపార్టీ ఇచ్చిన డిక్లరేషన్ ను తుంగలోతొక్కిన కాంగ్రెస్‌పార్టీ మాటలు నమ్మవద్దన్నారు. పది సంవత్సరాలు అధికారంలో లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవురావురమంటున్నారని, కాంగ్రెస్ నినాదం స్కాములు చేయాలి రాష్ట్రాన్ని మింగాలనే లక్ష్యంతో ఉందన్న విషయం ప్రజలు గమనించాలని కోరారు. అభివృద్ధి సైదిరెడ్డి రూపంలో మీముందున్నాడని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి అనే రెండు కళ్లులాగా పాలన అందించిందన్నారు.

వర్షం వచ్చినా......కెటిఆర్ హుజుర్‌నగర్ చేరే సమయానికి వర్షం వచ్చింది. అయినా పెద్ద ఎత్తున వచ్చిన జనం వర్షంలోనే కెటిఆర్ రాక కోసం ఎదురుచూశారు. కెటిఆర్ కూడా వర్షంలోనే తన ప్రసంగాన్ని కొనసాగించారు. వచ్చిన జనాన్ని చూస్తే ఇది ఎన్నికల ర్యాలి కాదని, విజయోత్సవ ర్యాలిగా ఉందన్నారు. 24 గంటలు కరెంటు, రైతుబంధు ఇచ్చిన కెసిఆర్ ఈసారి గెలిపిస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికి నెలకు 3వేల రూపాయలు అందించటం జరుగుతుందని, వృద్దులకు పించను 5వేలకు పెంచుతునా ్నమని, గ్యాస్ సిలిండర్‌ను 4వందలకే ఇస్తామని తెలిపారు. తెల్లకార్డులున్న ప్రతి కుటుంబానికి కెసిఆర్ జీవితభీమాను అమలు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఒక్కొకరు ఒక్కోవిధంగా మాట్లాడుతున్నారని, ఒకరు రైతుబంధు దుబారా అంటే మరొకరు 3గంటల కరెంటు చాలంటారు. మరొక నాయకుడు ధరణి వద్దని పాత పట్వారి, దళారి వ్యవస్థను తీసుకొస్తామంటారు వీరిని నమ్మి ఓటేస్తే ఏమవుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. సైదిరెడ్డిని గెలిపించండి హుజుర్‌నగర్‌ను పారి శ్రామికంగా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. మొదట కెటిఆర్‌ను ఎంపి బడు గుల లింగయ్య యాదవ్‌తో కలిసి కాసోజు శంకరమ్మ హెలీప్యాడ్ వద్ద ఆహ్వానం పలికారు.

కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, కాసోజు శంకరమ్మ, గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రీశుని సన్నిధిలో ఘనంగా కార్తీకమాస ప్రత్యేక పూజలు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీలక్ష్మినరసింహాస్వామి వారి ఆలయంలో ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని శ్రీస్వామి వారి ఆలయ ముఖ మండపం నందు స్వామి వారికి లక్ష పుష్పార్చన, తదితర ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు వైభవోపేతంగా నిర్వహించారు. యాదాద్రి ఆలయానికి అనుబంధ ఆలయమైన పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర



స్వామి ఆలయం దేవాలయం నందు గురువారం ఉదయం శ్రీశత చండి హోమాన్ని అర్చక స్వాములు ప్రారంభించారు. ముందుగా గణపతిపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పంచగవ్యప్రాశనం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు అనువంశిక ధర్మకర్త, ఉప కార్యనిర్వహణాధికారి, ఆలయ పేష్కార్, పర్యవేక్షకులు, మతపర సిబ్బంది పాల్గొన్నారు. కార్తీక మాసంను పురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయ పరిధిలోని కొండ కింద గల సత్యనారాయణస్వామి వ్రత మండపంలో గురువారం సత్యనారాయణ స్వామి వ్రతాలు 643 నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

# అప్రమత్తంగా ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి




**కోదాడ రూరల్ ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎం కమిషన్ ప్రక్రియ అధికారులు అప్రమత్తంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు అన్నారు. గురువారం కోదాడలోని ఏఎంసి యార్డ్‌లలో ఏర్పాటు చేసిన ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోదాడలో 34 మంది ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని, అదనపు బ్యాలేట్ యూనిట్లు రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించామని అన్నారు. సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 271 పోలింగ్ కేంద్రాలు, కోదాడలో 296 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి 25శాతం అదనంగా బ్యాలేట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు వివి ప్యాట్లు కమిషనింగ్ చేస్తున్నామని అన్నారు. కోదాడలో రిజర్వ్‌తో కలిపి 1110 బ్యాలెట్ యూనిట్లు, 370 కంట్రోల్ యూనిట్లు, 414 వివి ప్యాట్‌లు కమిషనింగ్ చేయడం జరుపుతున్నారు. ఈవిఎం యంత్రాల కమిషనింగ్ చేసే సమయంలో ఈవిఎం వివి ప్యాట్ నెంబర్‌లను ఒకటికి పదిసార్లు పరిశీలించాలని, యంత్రాలను కమిషన్ చేసి సీల్ చేసే సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నార. కమీషనర్ ప్రక్రియ మొత్తం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు కూడా పరిశీలిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓలు విరబ్రహ్మా చారి, సూర్యనారాయణ, ఎఆర్‌క్ష శ్యామ్ సుందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.